"భవానీ!"

"ఇదుగో ఏమండీ! వస్తున్నా!"

"రాజు ఇంకా లేవలేదా? వాడికి ఏ బదులూ లేదా? ఊరికే చెప్తున్నావు. ఏ పెండుకూ పనికిరాకుండా పోతాడు."

"మీరు చెయ్యగ విగిలిన విశాలం అతడు చేసే దుకాడు. పాపం! రాత్రి వని దాటాక వచ్చాడు. పడుకోనియండి."

"అదిగో! అదే అవసద్ధిని చెప్పాను. ఏవడి అదృష్టం ఇలాగే... " అంటూ ఆగిపోయాడు వరహాలరావు.

"ఇంత ఆలస్యమైందేమి? ఎద, కాఫీ మా సిద్ధంలా ఉన్నట్లే మీరు లేవండి."

ఇరువైపుల హాలులో ఎండిన జరిగిన ఈ సంభాషణ విన్న శంకరరాజు తన గదిలో మంచం మీదనుండి లేచాడు. బద్ధకంగా వళ్ళు విరుచుకుని, ఆవులించి, గోడ మీద గడియారం వైపు చూసి "బాగా పొద్దెక్కింది" అనుకొన్నాడు.

కిటికీలోంచి వస్తున్న సూర్యకాంతిని చూసి కళ్ళు నులుముకొని లేచాడు.

"ఒరే రాజా! నీకు ఎంతసేపు నిద్ర? వదినగారు కాఫీ తెచ్చి ఎదురుచూస్తోంది" అన్నగారి మాట.

"రాజా! లేచావా, నాయనా..."

"ఆఁ. వస్తున్నా, వదినా" అంటూ బాత్‌రూమ్ వైపు నడిచాడు.

"చూడండి, మీకు కొత్తగా చెప్పనక్కర్లేదు వాడి స్వభావం కాదు. అతను మీతో మాట్లాడాలంటేనే బెదిరిపోతాడు కదా—అయినప్పుడు "నీతో మాట్లాడాలి, త్వరగా రా" అంటే బెదురుకు పోతాడు. అతన్ని కాఫీ కూడా తాగనివ్వరా?"

"నీ వేమన్నావో నా మీద విరుచుకు పడతావు."

"నేనేమన్నానండీ! మీ ఇద్దరి మధ్యా మాటా మాటా పెరగడం తప్ప ఫలితం ఉండదు! నేను అన్ని వ్యవహారాలూ చక్కదిద్దలేను. మీరు ఊరుకోండి కాసేపు."

"సరే! అదీ చూద్దాం."

"మళ్ళీ పాత పాటే మొదలవుతుందన్న మాట" అనుకొన్నాడు శంకరరాజు.

ఎప్పుడు చూసినా—"నీ పెళ్ళి—నీ పెళ్ళి" అనే ఈ పెద్దవాళ్ళ గోల నన్ను ఎప్పుడో అర్థం కావడం లేదు అనుకొన్నాడు.

నిమ్మదిగా హాలులోకి వచ్చాడు.

వదినగారు కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది.

"చూడు, రాజా" అంటూ వెనకనే వచ్చాడు అన్న వరహాలరావు.

శంకరరాజు మాట్లాడలేదు.

"రాకరాక ఓ మంచి సంబంధం మా దృష్టిలోకి వచ్చింది. నువ్వేం బాధ పడనక్కర్లేదు. నీ కిష్టమైతేనే మేము మాట్లాడుతాము. ఒకసారి వెళ్ళి పిల్లను చూసి రా. అంతే" అన్నాడు వరహాలరావు.

"వదినా!" అంటూ ఏదో మాట్లాడబోయిన వరహాలరావు ముఖం లోనికి చూడగానే ఆగిపోయాడు.

"ఏమోయ్! ఆగిపోయావేం? చెప్పు! మీ అన్నయ్య ఏమీ అనరులే."

"అబ్బే, ఏమీ లేదు, వదినా! వాళ్ళెవరు?"

"పెద్ద గొప్పవాళ్ళేమీ కాదు. పైగా మనకు కొద్దిగా దూరపు బంధువులు కూడా. రంగారావుగారని, పక్క ఊరిలోనే పని చేసి ఈ మధ్యనే రిటైరయ్యారు. రెండు కొడుకులు, ఒక అమ్మాయి. వారి అబ్బాయి ఇద్దరికీ పెళ్ళిళ్ళయ్యాయి. ఈ అమ్మాయి ఒక్కతే మిగిలింది. ఆ పిల్లకు పెళ్ళి చేస్తే వారి బాధ్యత తీరుతుంది. ఆలోచించండి."

"వాళ్ళా!" అదోలా చూశాడు రాజు.

"ఏంటి అదోలా? చూడు రాజూ—అమ్మాయిని నేను చూశాను. అమ్మాయి పెద్ద ఇదిగా ఏమీ చదువుకోలేదు. ఇంకా కట్నం..."

"మనం కట్నం కోసం ఎవ్వరినీ బలవంతం పెట్టము. ఏదో పాతకాలం వాళ్ళు ఉన్నారు" అంటూ అందుకున్నాడు శంకరరాజు.

"సరే, రాజా, నీవు ఊరికే అంతలా ఆలోచించలేదు. పెళ్ళి అయ్యేదాకా నీవు ఏదో దానికి శంకపడతావు."

"నువ్వు, నాన్నా, అంత దబ్బున ఎమ్మాయి..."

"సరి మీ ఎదిరి" అంటూ అందుకొన్నాడు వరహాలరావు.

"ఏ కోటికో ఒకళ్ళు ఎదిగి అంటే వాళ్ళంటారు. సరినంత చూసి మనసి..."

"ఆఁ! ఆఁ! ఆపండి. మనసప్పుడు విరుస్తుంది" అంది భవాని నవ్వుతూ.

"అవును, వదినా! నా ఉద్దేశం..."

"ముందు చూసి రమ్మన్నాం. అంతే గదయ్యా? ఇప్పుడు అర్జంటుగా నిన్ను పెళ్ళి కట్టమనలేదుగా!"

"సరేలే. అలాగే వెళ్ళి వస్తాను. అదీ మీ తృప్తి కొరకు!" అంటూ తన గదిలోకి వెళ్ళిపోయాడు శంకరరాజు.

స్నానం ముగించి, టెరికాట్ షర్టుపై ఇన్‌షర్టు చేసి, వైట్ ప్యాంటుకి వాచీ పెట్టుకుని అద్దంలో ముఖం ఒకసారి చూసుకొన్నాడు. మళ్ళీ చూసుకున్నాడు. అదోలా అనుమానం వేసింది. తాను ఎక్కువ అందగాణ్ణి కానేమో అనుకొన్నాడు.

'ఫరవాలేదులే. తనని చూసి కాకపోయినా, తన పదవి చూసైనా పిల్లని పిలిచి ఇస్తారు' అని సరిపెట్టుకొన్నాడు డైరెక్ట్ రిక్రూట్ అసిస్టెంటు ఇంజనీరు శంకరరాజు.

"రాజూ!"

"ఇదిగో వెళుతున్నా, వదినా" అంటూ మళ్ళీ ముఖం ఒకసారి అద్దంలో చూసుకొని ఇన్‌షర్టు సవరించుకుంటూ హాలులోకి వచ్చాడు.

వదినగారు అతన్ని ఒక్కసారి చూసి చిన్నగా నవ్వుకొంది.

"ఏం, వదినా, నవ్వుతున్నావు?" అంటూ ప్రశ్నించాడు.

"ఏం లేదు, నీ ముస్తాబు చూసి నవ్వు వచ్చిందిలే. వెళ్ళు" అంది.

"సరే!"

"చూడు, రాజా! వనజ నాకు బాగా తెలిసిన అమ్మాయి. చాలా మంచిపిల్ల. కాకపోతే కొద్దిగా చనువుగా మాట్లాడుతుంది. అంతే."

"చూచి రానివ్వు, వదినా" అంటూ స్కూటర్ లాక్ తీసి హాలులోంచి బయటకు నడిపించాడు.

టూ స్టోరీడ్ బిల్డింగ్ ముందు కారిడార్‌లో స్కూటర్ దిగి, శంకరరాజు బిల్డింగ్ వైపు ఓ సారి చూశాడు. వాతావరణం నిశ్శబ్దంగా ఉంది. ఇంట్లోనుండి ఏ అలికిడీ లేదు.

స్టాండు వేసి, లాక్ చేసి గుమ్మం దగ్గరకు వచ్చాడు.

ఏమని పిలవాలో అర్థం కాలేదు.

గుమ్మానికి కాలింగ్ బెల్ బిగించి ఉంది. నొక్కాలా వద్దా అనుకుని ఆగిపోయాడు.

"ఏమండీ" అంటూ పిలిచాడు నెమ్మదిగా.

"లోపలికి రండి" అంటూ కంఠం లోనుండి.

"ఇలా ఊహించనట్టు పలికిందా కంఠం! ఎంత తీయ్యగా!" అనుకొన్నాడు.

పక్కకు చూశాడు.

అప్పుడే ఆ హాలు పక్క గదికి ఉన్న కర్టెన్ కదిలింది.

"లోపలికి రండి" అంటూ ఓ యువతి కర్టెన్ తొలగించుకొని హాలులోకి వచ్చింది.

అతను ఓ రెండడుగులు ముందుకు వేసి ఆగిపోయాడు.

"కూర్చోండి" అందామె నెమ్మదిగా.

"రంగారావుగారు లేరాండీ!" అన్నాడు బిడియంగా.

"లేరండీ! ముందు మీరు కూర్చోండి!" అంటూ ఆమె ఓ కుర్చీలో కూర్చుంది.

తప్పదనుకొంటూ శంకరరాజు కూడా కుర్చీలో కూర్చున్నాడు.

"మీ పేరు..." ఆగిపోయాడు.

"వనజ కాదు!" ఆమె జవాబు.

ఉలిక్కిపడ్డాడు శంకరరాజు.

"వనజగారు లేరా?" అన్నాడు నెమ్మదిగా.

"ఆమె ఇప్పుడే అర్జెంటుగా పనిమీద మహిళా మండలికి వెళ్ళారు."

ఇంతలో ఎవరూ చెప్పకుండానే కాఫీ వచ్చాయి.

ఆమె ట్రేలోనుండి కప్పు తీసి అందించింది.

అతను వణుకుతున్న వేళ్ళను అదుపులోనికి తెచ్చుకొని కప్పు అందుకున్నాడు.

ఆమె చిన్నగా నవ్వుకుంది.

"అయితే ఆమె?"

"ఓ అరగంటలో తిరిగి వస్తుంది. మీరు వస్తే రమ్మని చెప్పింది. మిమ్మల్ని కూర్చోమని చెప్పమంది" అంది కాఫీ తాగుతూ.

"నాకు..."

"బోరు కొడుతుందంటారు! అంతేనా? కాలక్షేపానికి కనే నన్ను వదిలింది గదండీ బటానీలా!"

"థాంక్స్!" అన్నాడు కప్పు టీపాయ్‌మీద ఉంచుతూ.

"ఏదైనా కథ చెప్పండి. కాలక్షేపం జరుగుతుంది. వింటాను" అందామె నవ్వుతూ.

'ఇదెక్కడి గొడవరా బాబూ కథలు చెప్పమంటుంది' అనుకొన్నాడు.


"నాకు చిన్నప్పటినుండీ కథ అంటే ఎంతో ఇష్టం" అంది మళ్ళీ.

"నాకు రావండీ!" అన్నాడు బెదిరిపోతూ.

"సరే, ఎలాగోలా మనకు కాలక్షేపం కావాలి. నేనే చెపుతాను. కాని, కథలో సందేహాలు మిగిలిపోతుంటే మీరు తీరుస్తారు గదూ?"

"ప్రయత్నిస్తాను. ప్రారంభించండి."

# పంకజాక్షి అండ్ షేక్‌స్పియరియన్స్




## ఎన్నెమ్మార్రావు కథ

—వేదకుమార్

కురిచేపల్లి అనే క్షు గ్రామంలో కాలువలు తీసి కష్టపడే జనాల్ని ఆదుకోవాలనుకొన్నారు ఆఫీసర్లు. కదలండి అంటే కదలండి అనుకొంటూ కార్లలో బయలుదేరి కురిచేపల్లి చేరుకున్నారు. కబుర్లు చెప్పుకొన్నారు. కంగారుగా ఊరంతా ఓ సారి కలయ తిరిగారు. ఊళ్లో వాళ్లు వీళ్ల హడావిడి చూసి, ఇంకేముంది ఊరు బాగుపడి పోతోంది అనుకుంటూ ఆఫీసర్లకు అట్టహాసంతో అతిథి మర్యాదలు జరిపారు.

"మీ ఊళ్లో ఆఫీసులు పెడుతున్నాం" అన్నా డొకాయన.

"మీకు కాలువలు త్రవ్వుతాము" అన్నా డింకొక ఆఫీసరు.

"మీ కింకేం కష్టం ఉండదు," ఇంకొకాయన భరోసా.

'మన కష్టాలు తీరిపోయాయి' అనుకొన్నారు ఊళ్లో వాళ్లు.

ఆఫీసర్లు వెళ్లిపోయారు.

ఆఫీసులు మరో ఊరినుండి కురిచేపల్లికి మార్చుం డంటూ ఆర్డర్లు వేశారు.

అధికార్ల ఆర్డర్లు చూసి ఉద్యోగస్తులు బేజారెత్తి పోయారు.

ఆ ఊళ్లో పిల్ల లేవన్నారు కొందరు.

ఇళ్లే లేవన్నారు మరికొందరు.

"పోటజాపు ఉన్నాయి. మేము మళ్లీ వచ్చి మీకు ఇళ్ళు కట్టిస్తాం పదండి" అంటూ ఆఫీసర్ని హామీ ఇచ్చారు.

అప్పుడుగాని భగవంతుడా అనుకొంటూ ఉద్యోగస్తులు తిరిగివచ్చి చేరుకొన్నారు. ఊళ్లో ఇళ్ళు చాలక ఇరకాటం పడసాగారు. ఎలాగోలా సర్దుకొని చేయ వలసిన ఆఫీసు పని ఏమిటా అని ఆలోచించగా తేలిన అంశం— ఇన్వెస్టిగేషన్.

"ఎందుకొచ్చాంరా, బాబూ!" అనుకొన్నారు ఆరాటాలు పడ్డవాళ్ళు.

"హాయి! హాయి!" అనుకొన్నారు స్థిరవాసు ఉద్యోగస్తులు.

ఆఫీసు ప్రారంభించి అర్నెల్లయినా ఇన్‌ఛార్జి ఆఫీసరే గాని, ఫుల్ ఛార్జి ఆఫీసరు రాలేదు. కారణం అది ఇన్వెస్టిగేషను ఆఫీసు అవడం వల్లనే.

అడిషనల్ ఛార్జి (ఇన్‌ఛార్జి) ఆఫీసరు ఉన్న ఆఫీసులకు ఓ జబ్బు ఉంది.

మన మెలాగైనా సవతి బిడ్డలమే అనే భావం నరనరాలా జీర్ణించుకుని పోయి, ఆఫీసు పనిలో శ్రద్ధ తక్కువయి పోయి అందుకు అర్జెంటు అన్న కాగితాలనే పుటప్ చేస్తూ కాలక్షేపం చేసేస్తారు. ఇది వారి నిత్య కార్యక్రమం. ఈ విధంగా వాళ్ళు ఆ ఇన్‌ఛార్జి ఆఫీసరు కాలంలో ఓ ఏడాది పాటు ఆయన వచ్చిన రోజున ఆఫీసు పని చేస్తూ, మిగిలిన రోజుల్లో బ్రహ్మచారుల గదుల్లో సిక్సెస్ ఆడుకొంటూ కాలక్షేపం చేశారు.

ఉన్నట్టుండి ఓ నాడు పిడుగులాంటి వార్త ఆఫీసుకు చేరింది — ఎస్. ఎమ్. రావుని ఫుల్ ఛార్జి ఆఫీసరుగా వేశారు.

"అయ్యో! ఆ జీవుడు ఆత్మహత్య చేసుకొంటాడు!" అన్నాడొక ముసలి గుమాస్తా.

"పాపం శపించుగాక! ఈ డిపార్టుమెంటు ఆఫీసు తప్ప ఆ ప్రాణికి ఏదీ దొరకలేదా!" అన్నాడింకొకడు.

'మనల్ని చంపుకు తింటున్నది చాలక పాపం ఆ జీవిని కూడా మనతో కలపాలా!' అనుకొన్నారు మరి కొందరు.

ఎస్. ఎమ్. రావ్‌కి ఆ డిపార్టుమెంటులో ఓ వాడుక పేరు ఉంది. అదే ఎన్నెమ్మార్రావు అని. ఆయన ఉద్యోగంలో చేరింది మొదలు కంట్రాక్టర్ల నుండి పొందే లాభం కంటె ఎస్. ఎమ్. ఆర్. అలానే బాగా లాభం పొందాడని ప్రసిద్ధి.

ఆఫీసు అట్టుడికి పోయేలోగానే ఆఫీసరు ఛార్జి తీసుకున్నాడు.

వస్తూనే ఆఫీసులో వాళ్లందర్నీ పరిచయం చేసుకొని షేక్ హాండు ఇచ్చాడు. ఉద్యోగస్తు లొక్కసారి షాకయిపోయారు.

"మీ ఇంట్లో అంతా కులాసాయేనా!" అని ఒక్కొక్కర్నీ పలకరించాడు.

"మీ కాపుర్లో పిల్లలు ఉన్నారయాని" అని ప్రశ్నించాడు.

"మీ రింకా ఫామిలీని తేలేదా? లీవు శాంక్షన్‌కి పంపుతాను. వెళ్లి సామానుతో సహా వచ్చేయండి" అన్నాడు బలవంతపు బ్రహ్మచారులతో.

ఆయన ఆప్యాయతకు ఐసయిపోయారు.

"ఎన్నెమ్మార్రావు గారు చాలా మంచాయనే" అనుకొన్నారు.

ఆ రోజులు పోయాక అర్ధ గంట లేటుగా ఆఫీసుకి వచ్చిన క్లర్కులు గుమాస్తా తిరకొన్న ముఖం చూడగానే హరిహరీ అనుకొన్నారు.

కరెంటు బిల్లు లేవంటున్నా ఆగని పని లేదు చూడడానికి ఎక్కడా లేదు. పాటికేట్ లాంపులు వెలిగించు కొని రాత్రిళ్ళు పనివేళయిం ఆఫీసులోనే అక్కనాళ్ళ చేసు కోవడం మొదలుకొన్నారు.

అవకాశం ఎప్పుడొస్తుందో అనుకొన్నారు. అక్కడి నుండి బాయికొని పోవాలని ఆలోచించసాగారు.

ఆఫీసులో వాళ్లకు పని ఎక్కువైంది.

ఆఫీసరుగారికి కేకలూ ఎక్కువయాయి.

ఎప్పుడూ ఎవర్నో ఒకర్ని ఎందుకో అందుకు అరిచే వాడు. ఇన్వెస్టిగేషన్ వర్కు చకచకా సాగుతూంది.

ఇంతలో ఊరి చివర శ్మశానంలో ఉద్యోగస్తులు ఉండటానికి క్వార్టర్సు కట్టించారు. వెంటనే వెళ్లి చేరండని ఆర్డర్సు చేసి ఇచ్చారు.

శ్మశానంలో ఇళ్లని కొందరు భయపడ్డారు.

కొందరు కాలనీలో పిల్లలు లేవన్నారు.

దానితో ఆఫీసరు గారు—"ఇళ్ళు లేవంటే ఎంతో డబ్బు ఖర్చుపెట్టి ఇళ్ళు కట్టించాం. పిల్లలు లేకుంటే ఊళ్లోంచి తీసుకొని వెళ్లండి" అంటూ అరిచాడు.

హతోస్మి అనుకొంటూ కొత్త ఇళ్లలో గృహ ప్రవేశం జరిపారు అందరూ.

రోజులు గడిచాయి. వర్షాలు వచ్చాయి. తుఫాను వచ్చింది. ఉధృతంగా వచ్చింది. ఊరంతా నీరు నిండా వరద కొట్టింది.

మట్టితో కట్టిన కొత్తకొంపలు క్వార్టర్సు ఒక్కొక్కటే కూలి పోగాయి.

ఉద్యోగస్తులు క్వార్టర్సు వదిలి ఊళ్లోకి పరుగెత్తారు. ఊళ్లో బడి ఇళ్ళు కూడా నీళ్లతో ఉండాను కొన్నారు.

ఆఫీసరుగారికి జాలి వేసింది.

గుళ్లో గాడిపొయ్యి వెలిగించి అందరికీ అన్నం పెట్టి ఆదుకొన్నాడు.

"ఆఫీసరు గారు ధర్మదాత!" అన్నారు ఊళ్లోవాళ్ళు.

"మా ఆఫీసరు ఆదుకొన్నాడు అదే చాలు" అన్నారు ఉద్యోగస్తులు.

తుఫాను వెలిసింది!

ఆఫీసరుగారి ముఖం కళకళలాడింది!

"అప్పటి వరకు ఆఫీసులో హాయిగా వేసే ఆయన మరుసటి రోజు నుండి ఏ ఒక్కర్నీ అదిరించలేదు" అంటూ కథ ఆపుచేసి శంకర్రావు ముఖంలోకి చూసాను.

"ఎంత దారుణం!" అన్నాడు శంకర్రావు.

"ఏమిటి ???"

"ఎన్నెమ్మార్రావు చాలా మంచివాడు! అటు ఆపా యక ప్రజల్ని ఇటు ప్రభుత్వాన్ని బాగా మోసగించాడు" అన్నాడు శంకర్రావు.

"అదేమిటండీ! అవసరంలో ఉన్న వారికి అన్నం పెట్టి ఆదుకొంటే అతణ్ణి అన్యాయస్థుడంటావేమిటి?" అన్నాను.

"ఆయన పేరే ఎన్నెమ్మార్రావు. అంటే 'నామినల్ మస్టరు రోల్సు రావు' అర్థం. ఇంకా వివరంగా చెప్పా లంటే క్రింద ఆఫీసులో ఫీల్డు ఆఫీసర్లు కూలీలను పెట్టుకొని ఇన్వెస్టిగేషను సాగిస్తారు. ఆ కూలి ఖర్చులు ఎన్. ఎమ్. ఆర్. గా వేసి పంపిస్తారు. అవి పై

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యుల వారి
జీవామృతం
... మంది ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు - 600017.

రూ. 15/- లలోనే రేడియో

మా కొత్త స్కీము కింద మీరు బ్యాటరీ సెల్సుతో పనిచేసే మీడి యం వేవ్ పాకెట్ ట్రాన్సిస్టర్ పొందగలరు. పార్టులు జపానులో తయారుచేయబడినవి. సంగీతం, వార్తలు వగైరా వినండి. ఉత్తమంగా పనిచేస్తుంది. పోస్టేజి రూ. 3/— కు వి. పి. పార్సిలు కోరుతు వ్రాయండి. ఆమోదించబడకపోతే సొమ్ము వాపసు చెయ్యబడగలదు.
BUNTY RADIOS (B-9),
Durgiana, Amritsar



ఆఫీసులో పాస్ చేసి డబ్బు ఫీల్డు ఆఫీసర్లకు ఇస్తారు. ఎస్. ఎమ్. ఆర్. లు పాస్ చేసి భోజనం చేసే అయిన ఎస్టిమేట్లు రావు. దీనిమూలంగా ఫీల్డు ఆఫీసర్ల చేతి చమురు వదులుతుంది.

తుఫాన్ రోజుల్లో ఇన్వెస్టిగేషన్ సాగదు.

ఆ రోజుల్లో ఆఫీసరు గారు ముందు చేతి డబ్బు పెట్టుబడి పెట్టి అన్నదానం చేశారు. తరవాత ఆ ఖర్చుకి మరి కొంత కలిపి మొత్తాన్ని సబార్డినేటు ఆఫీసర్లకు తలా కింత అని పంచేశాడు. వాళ్ళు ఫీల్డు ఆఫీసర్లకు ట్రాన్స్ఫర్ చేసా రా మొత్తాన్ని పంపకాలు చేసి. ఫీల్డు ఆఫీసర్లు కూడా తక్కువ తిన్న వాళ్లేమీ కాదు గనుక ఎస్టిమేట్లు చేసి పంపారు. అవి పాసయి ఆఫీసరు గారికి చేరిపోయాయి. ఆ ఎస్టిమేట్లలో ఆరంభానికి పెట్టుబడికి రెట్టింపు ముట్టింది. దానికి తోడు పేరూ లభించింది. ఆఫీసరు కింతకంటె కావలసిం దేమిటి?" అన్నాడు శంకర్రాజు.

"ఇందులో ప్రభుత్వం మోసపోయిం దేమిటి?" అందామె అమాయకంగా.

"అర్థంకాలేదా? ఫీల్డు ఆఫీసర్లు తుఫాను రోజుల్లోనే పనిచేసినట్లు రంగు ఫిరాయించారు."

"మరి అమాయక ప్రజలు అన్నారు. వారేమి చెడి పోయారు?"

"వాళ్ళు నిజంగా ఆఫీసర్ల ఉచ్చులో పడి మోస పోయారు. కురిచేపల్లి ఊరిపక్కగా కాలువ పోతుంది గాని, పంట పొలాలకు నీరు రాదన్నది ప్రభుత్వం వారికి తెలిసిన పచ్చి సత్యం. కాలువలో నీరు చూచి ఆనం దించాలి. లేదా లోతుగా ఉంటే కాలవలో పడి ఆత్మ హత్య చేసుకోవాలి.

"ఉద్యోగస్తులు ఆ ఊళ్లో ప్రవేశించి ఇళ్ల అద్దెల పెంచారు. ధరలు పెంచారు. ఊళ్లో చాకలి, మంగళ్లకు ఉద్యోగా లిచ్చి వాళ్ల వృత్తులకు తిలోదకా లిప్పించారు. ఇంతకంటె ఆ పల్లెటూరి వాళ్ళు మోసపోవడాని కింకేమి మిగిలి ఉంటుంది?" అంటూ ముగించాడు శంకర్రాజు.

"ఎంత చక్కటి జవాబు!" అందామె నవ్వుతూ.

"ఏమి అలా అంటున్నారు!" అన్నాడు శంకర్రాజు అనుమానంతో.

"ఇందులో మిమ్మల్ని నేను వేళాకోళం చేయడం లేదు. నా సందేహాలు తీరిపోయాయి. మీరు ఆ ఆఫీసు రంత ప్రజ్ఞ కలిగినవారై ఉండాలి. మా వనజ ఈ కథా, మీ జవాబు విని ఉంటే ఎంతో సంతోషించేది. అలాంటి కథలన్నా, అట్లాంటి ఆఫీసర్లన్నా మా వనజ కెంతో ఇష్టం" అంది ఆమె నవ్వుతూ.

"ఏమిటి? అవినీతి అంటే ఆమెకు ఇష్టమా?" అంటూ ప్రశ్నించాడు కంగారుతో.

"ఛ! ఛ! అంత ప్రజ్ఞ కలిగి ఉండటంతో తప్పు లేదుగా? భవిష్యత్తుకి చాలా మంచిదే గదా!"

"ఆలోచించాలి! మీ జవాబు నన్ను తికమక పెడ్తోంది" అంటూ లేచాడు.

"పాపం వనజ ఇంకా రాలేదు. మీరు ... రేపు వస్తారా?"

అతను జవాబు చెప్పలేదు.

"అదీ గాక రేపు హాలిడే అనుకొంటాను..."

"అవును. అదేదో పండగట" అన్నాడు నెమ్మదిగా.

"రేపు మీరు రండి. వనజను ఎక్కడికీ వెళ్లకుండా ఆపుచేస్తాను" అందామె చిరునవ్వు నవ్వుతూ.

ఆమె నవ్వుతూంటే అతని మనసు పరవళ్ళు తొక్కింది.

ఇంకొద్దిసేపు సరదాగా గడపాలనుకొన్నాడు కాని, సభ్యతగా ఉండదనుకొంటూ బయటకు నడిచాడు.

ఆమె వెనకనే గుమ్మందాకా వచ్చింది.

అతను సైకిల్ లాక్ తీసి బండిని ముందుకు నడిపించాడు, వెనకనున్న ఆమె వైపు చూస్తూ.

ఆమె నవ్వుకొంటూంది.

(సశేషం)

**తెల్ల వెంట్రుక లుండవు**

పొగడడం మాకు ఇష్టం లేదు. కాని మా "కేశ రంజన్" ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటు తెల్ల వెంట్రుకలు నల్లవిగా మారి అటుపైన నల్ల వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధి పరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/-.

PREM TRADING CO. (V. N.) P.
P.O. Katri Sarai (Gaya).

**కలం స్నేహితులు (Regd.)**

స్త్రీ పురుషులతో కలం స్నేహం చేయ వచ్చును. ఉద్యోగ, ఆర్థిక, వివాహ, ఆరోగ్య, విద్య, వ్యాపార స్నేహ సంబంధాలు పెంపొం దించుకొనవచ్చును. విదేశాలలో మిత్రులను సంపాదించేందుకు, ప్రాస్పెక్టస్కై 20 పైసల స్వంత చిరునామాగల కవరు వెంటనే పంపండి. వ్రాయండి:

ఆకాశజ్యోతి కలంస్నేహితుల
కలయిక బృందం,
36—108-వి పేట, కర్నూలు (A.P.)

# సైనిక స్కూలు, కోరుకొండ

## *1974 వ సంవత్సరమునకు 5 వ క్లాసులో ప్రవేశము*

5 వ క్లాసులో మాత్రమే చేర్చుకొనబడుటకు ఒక ప్రవేశ పరీక్ష 1974 ఫిబ్రవరి 16, 17 తేదీలను జరుగును. బాలురు తెలుగు/ఇంగ్లీషు/హిందీ/ఉర్దూ లేక పరిగణింపబడిన ఏ ఇతర భాషలోనైన పరీక్షకు కూర్చొనవచ్చును.

పరీక్షా కేంద్రములు: కోరుకొండ, ఏలూరు, గుంటూరు, అనంతపురం, తిరుపతి, హైదరాబాద్ మరియు నిజామాబాద్.

వయోపరిమితులు: 1964 జూలై 2 కు ముందు, 1965 జూలై 1 కి పిమ్మట పుట్టి యుండనట్టి బాలురు మాత్రమే అర్హులు. ఇంతకు పూర్వము ప్రవేశ పరీక్షకు కూర్చొనియున్న బాలురు అర్హులు కారు.

లభించుచున్న స్కాలర్‌షిప్‌లు: (ఏ) ఆంధ్రలో స్థిరనివాసులైన బాలురకు ఉదారమైన రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు. దిగువ తెల్పిన నెలసరి ఆదాయములు కలిగిన తల్లిదండ్రులు చెల్లించవలసిన సుమారు సాలుసరి ఫీజు:—

(1) రు. 0—300 అతి స్వల్పము (2) 301—600: రు. 350/—,
(3) రు. 601—1000: రు. 860/-. (4) రు. 1001—1600: రు. 1375/-.

(5) ప్రతిభ స్కాలర్‌షిప్‌లు (1) ప్రకారము మొదటి అయిదుగురు బాలురకు, వారి తల్లిదండ్రుల ఆదాయముతో నిమిత్తము లేకుండ. (బి) కొద్ది డిఫెన్సు మరియు యు.టి. స్కాలర్‌షిప్‌లు ఉన్నవి. ఇవి వరుసగ డిఫెన్సు సర్వీసు ఉద్యోగుల (మాజీ సైనికులు సహా) పుత్రులకును యూనియన్ ప్రదేశముగు యానాం నందు స్థిరనివాసులైన బాలురకును లభించును. స్కాలర్‌షిప్‌లు పొందియున్న బాలురు ఎన్నుకొన బడిన యెడల నేషనల్ డిఫెన్సు అకాడమీలో చేరవలసియుందురు.

సీట్ల సంఖ్య: సుమారు 60. షెడ్యూల్డు కులముల/తెగల పిల్లలు ఏ రెండు పేపర్లలోగాని ఒక్కొక్క దానిలో 25% కు తక్కువ కాకుండ మార్కులు, మిగిలిన రెండు పేపర్లలో ఒక్కొక్క దానిలో 32% మొత్తముమీద 32%, గడించిన వారు ప్రతిభ పట్టీలో వారి స్థానముతో నిమిత్తము లేకుండ చేర్చుకొనబడుదురు.

దరఖాస్తు ఫారము, మాదిరి ప్రశ్నపత్రములతో ప్రాస్పెక్టసుకు రు. 3/—లు, మాదిరి ప్రశ్నపత్రములు ఇంగ్లీషులో కావలసినది లేక తెలుగులో కావలసినదీ స్పష్టముగ తెలుపుచు, ప్రిన్సిపాల్, సైనిక స్కూలు (కోరుకొండ) ఎస్. ఓ. పిన్ కోడ్ 535214, కు మనియార్డరు ద్వారా పంపవలెను. ప్రవేశ పరీక్షా విధానము ముందుగ తెలుపకుండ మార్చబడవచ్చును. పూర్తిచేయబడిన దరఖాస్తులు రు. 5/ లకు (రిజిస్ట్రేషన్ ఫీ) క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డర్లతో ఈ స్కూలుకు 1974. జనవరి 19 నాటికి చేరవలెను.

(క్రిందటి సంచిక తరువాయి)

మహారాష్ట్రాల ప్రదేశంలో ఉన్న 'మల్లడుగు' అనే ఊరికి వెళ్ళాలంటే ఓ తిప్పయ్యగారి చేను గట్టు నడిచి కొంత దూరం వాగుల్ని దాటుకుంటూ, మళ్లీ నడిచి కొంత దూరం వెళ్ళాలని వచ్చేది. వర్షాకాలంలో ప్రయాణాలు సాగుకుంటే ఎంత దూరం వెళ్ళగలరో ఎవరికీ తెలియదు. ఓ వాగు దాటి రెండో వాగు చేరేలోగా వర్షం వస్తే దేవునికి ముడుపు కట్టక తప్పదు.

ఓ గంపెడన్ని ప్రణాళికలో ప్రభుత్వం 'మల్లడుగు' అనే గ్రామం ఓ మారుమూలగా ఉందని గుర్తించి, మనవాళ్ళు ఓ వేయి మందికి పైగా ఒంటరిగా ఉన్నారని తెలుసుకుని, వారికి లబ్ది కావాలని వచ్చి, ఒక్కడుగడానికి ఈ సారి పడతేసారి రోడ్డు వేయాలనుకుంది.

ప్రభుత్వం ఉద్దేశించింది గనుక రోడ్డు నిర్మాణం జరిగేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ప్రభుత్వ కార్యాలయాలలో ఆ స్కీముకుగాను కొంత నిధి కేటాయించి ఓ ఆఫీసరు పేరు చేసి ఇన్వెస్టిగేట్ చేయమన్నారు. ఆయన రోడ్డు మొగలో మల్లడుగు ఊరు దాకా అనేముల్ని అడిగి సుమారు దూరం తెలుసుకుని వచ్చి, సాధ్యాసాధ్యాలు చూసి ఎస్టిమేటు వేసి పంపేరు.

ప్రభుత్వంవారు ఎస్టిమేటు శాంక్షను చేసి పని మొదలెట్టించారు. దానితో ఆ రోడ్డు పని కాంట్రాక్టు తీసేసారు ఆఫీసరుగారు.

పని మొదలయింది. పై ఆఫీసులలో ఈ స్కీముకు గాను ప్రతి నెలా కొంత ఖర్చవుతున్నట్లు పుస్తకాలలో చేయబడింది.

ఓ నాడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి ఆఫీసులో ఓ క్లర్కుగారు గుమాస్తాకు ఓ చిన్న అనుమానం వచ్చింది. మల్లడుగు రోడ్డుపై కట్టే బ్రిడ్జిలకు కావలసిన సిమెంటు గాడిదలపైన మోయించినట్లున్నా, దానికిగాను ఒక్కొక్క గాడిదకు రోజుకి పదిహేను రూపాయలు అయినట్లున్నా బిల్లు పంపబడింది.

ఏది ఆమోదయోగ్యమైనా అంటూ ఆ గుమాస్తా పక్కనున్న సెక్షన్‌కి పంపాడు.

వాళ్ళు వెంటనే దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయడానికిగాను పూనుకొని, వివరాలు పంపమంటూ బిల్లు క్రింది ఆఫీసరు గారికి పంపివేశారు. ఓ వారం రోజులకు క్రింది ఆఫీసరు గారు వివరాలతో బిల్లు పంపించారు.

పని పేరు: మల్లడుగు రోడ్డుపై మైలు 2/0+ 373 వద్ద వంతెన నిర్మించుట.

వివరముల పట్టిక:

| | |
|---|---|
| వరుస నెం. పని పేరు. ఖరీదు | —మొత్తము |
| 1. నెం. గాడిద కూలి రోజు ఒకటికి రు. 10.00. | —రు. 10.00 |
| కావలసిన మనుషులు | |
| 1. నెం. తోలుటకు | రు. 3.00-3.00 |
| 1. నెం. ముందు నడిపించుటకు. | రు. 3.00-3.00 |
| సిమెంటు ఎక్కించుటకు, దించుటకు— | 0—50 |
| ఇతరములు | 0—50 |
| | —రు. 17.00 |

అక్షరాలా పదిహేడు రూపాయలు మాత్రము. సం. . .

ఈ సమాధానం చూసిన సెక్షనులో క్రిందివాళ్ళకు మతులు పోయి, "గాడిదకు అంత కూలి అవసరమా?" అని మళ్లీ ప్రశ్నించారు.

దానికి సమాధానంగా క్రింది ఆఫీసరుగారు తాను స్వయంగా గాడిదలు ఉన్న రెండు మూడు గుంపుల వాళ్ళ వద్దకు వెళ్ళినట్లున్నా, వాళ్ళు అడిగిన రేట్లలో తక్కువ కూలికి ఒప్పుకున్న గుంపు వద్దనే గాడిదలను తీసుకున్నట్లున్నా వ్రాస్తూ, వాళ్ళు అడిగిన రేట్లను ఉదాహరించిన వ్యత్యాసపు పట్టిక (కంపేరటివ్ స్టేట్‌మెంట్) తో వాళ్ళు వ్రాసి ఇచ్చిన ఉత్తరములు (కొటేషన్స్) కూడా జతపరిచి పంపాడు.

దానితో వాళ్ళకు పేచీపెట్టి చేయగలిగిందేమీ లేక పోవడంతో బిల్లు పాసు చేయండోయ్ అంటూ క్లర్కుగుమాస్తాకు తోసేశారు. ఈ విధమైన బాలారిష్టాలన్నీ తప్పించుకుని, మల్లడుగు రోడ్డు గవర్నమెంటు వారి లెక్కలలో పూర్తయిపోయింది.

ఓ రోజు రాబోయే ఎలక్షన్లలో పోటీ చేద్దామనుకుంటున్న ఓ నాయకుడిగారికి మల్లడుగు గ్రామానికి వెళ్లే పని తగిలింది.

ఆయన సైకిల్ వేసుకుని బయలుదేరి మల్లడుగు రోడ్డుమీద ప్రవేశించగానే కొంత దూరం సాగిన సైకిలు ఇంక ముందుకు వెళ్లనంది. తిట్టుకుంటూ ఆయన సైకిలు నడిపించుకుంటూ మల్లడుగు చేరుకున్నాడు. తరవాత అక్కడ పని ముగించుకుని ఊసురో మంటూ తన ఊరుకి తిరిగి వచ్చాడు.

వచ్చి రాగానే ఆయనకు మల్లడుగు ప్రజలపై జాలి కలిగింది. మల్లడుగు రోడ్డుపై రాళ్ళే లేవనీ, బ్రిడ్జిలు కట్టలేదనీ ఆఫీసర్లందరికీ టెలిగ్రాము ద్వారా విన్నవించుకొన్నాడు. టెలిగ్రాము కాపీలన్నీ అందేలోపలే మళ్ళీ మల్లడుగు రోడ్డు వేయించిన ఆఫీసరుగారికే రిపోర్టు పంపమంటూ చేరుకున్నాయి.

ఆఫీసరుగారు మల్లడుగు రోడ్డు ఇన్‌స్పెక్షన్‌కి అంటూ ఆ నాయకుడితో బయలుదేరి కొంత దూరం వెళ్ళి తిరిగి వచ్చారు.

రాగానే మల్లడుగు రోడ్డు ఈ మధ్య వచ్చిన తుఫానుల తాకిడికి కొట్టుకుని పోయిందనీ, రాళ్ళు నీటి ప్రవాహానికి బ్రిడ్జి దగ్గరకు చేరాయనీ, కట్టిన వంతెనలు కూలిపోయాయనీ రిపోర్టు వ్రాసి, తాను సంతకం చేసి నాయకునిచే సంతకం పెట్టించి పైకి పంపాడు.

తరవాత దాని ప్రసక్తి రాలేదు.

"మల్లడుగు రోడ్డు గురించి ఈ నాటికి వస్తూ ఉంటూ ఉంటారు—ఎన్నికలు వస్తున్నాయి, రోడ్డు బాగుపడుతుందని ఊరి వారి ఊహ. ఎంత వర్షం వస్తే ఆ రాళ్ళు కొట్టుకు పోయాయో గదా! మల్లడుగుకి రోడ్డు వచ్చే యోగం లేదా!" అంటూ ముగించింది తా తిలకించాలికి.

కథ వింటున్న శంకర్రావు అనే ఆలోచనతో ఆలోచనలో పడ్డాడు.

"మా భూములు ఆ ఊరిలోనే ఉన్నాయోయి. నా కొకసారి వెళ్లి చూసి రావాలని ఉంది" అంది మళ్ళీ.

"అంత పని చేయకండి! మీరు వెళ్ళడం చాలా కష్టతరమైన పని. అక్కడ రాళ్ళు గాళ్ళు వచ్చాయి. మీరు వెళ్లాలనుకుంటే మీ వాళ్ళు మీరు ఉండటం గింపుకోక తప్పదు. లేదా ఏ గాడిదనైనా కూలికి మాట్లాడుకోండి" అన్నాడు నవ్వుతూ.

"రాళ్ళకు కాళ్ళేమిటి ? ?" అంది ఆశ్చర్యకరంగా ముఖం పెట్టి.

"సహజంగా రోడ్డు వేసేటప్పుడు ముందుగా రాళ్ళ గుట్టలు పేరుస్తారు. ఆ గుట్టల పరిమాణం కొలిచి డబ్బు ఇచ్చేస్తారు. (రోడ్డు వేశాక ఎంత రాయి ఉపయోగించినదీ తెలియదు.) అందే. సహజంగా ఆ రాళ్లగుట్టలు కొలతలు కాగానే మరో చోటికి మార్చి అవే రాళ్లను మరల కొలతలు కొలిపిస్తారు. ఉదాహరణకు — ఒకటవ మైలురాయినుండి రెండవ మైలురాయి వరకు రోడ్డు వేయాలంటే సాధ ఫర్లాంగుకో రెండు గుట్టలు పేర్చాలనుకోండి. ముందు ఓ నాలుగు ఫర్లాంగులు గుట్టలు పేర్చి కొలతలు తీయిస్తారు. తరవాత మొదటినుండి మధ్య మధ్య గుట్టలు తీసి తరవాత నాలుగు ఫర్లాంగులు పేరుస్తారు. ముందునుండి కొలతలు తీసుకుని వెనుకగా వెనకనుండి గుట్టలు తీసి ముందుకు చేరుస్తారు. ఈ విధంగా మొదట తెచ్చిన రాళ్ళతోనే రోడ్డు అయిందనిపించేస్తారు.

మల్లడుగు రోడ్డు కాంట్రాక్టరుగారు రాళ్లగుట్టలు వాగులు దాటి చేరడంతో ప్రత్యేకంగా మళ్లీ రాళ్ళు తేవడం ఎందుకని, రోడ్డు కొట్టుకునిపోయిందని ప్రభుత్వానికి ఆఫీసరే నచ్చచెప్పుకుంటాడనే ఊహతో ఆ రాళ్లనే ఉపయోగించుకుని బ్రిడ్జిలు కట్టాడు.

ఆఫీసరుగారు మొదటి స్కీము ఇన్వెస్టిగేషను అనుకుంటూ ఏడ్చి తరవాత పని ప్రారంభం కావడంతో ప్రసన్నుడయ్యాడు.

సిమెంటు సిమెంటుగానే మార్కెట్‌లోకి పారి పోయింది.

"మట్టితో కట్టిన బ్రిడ్జిలు శిథిలాలై తయారయి గాడిదలు వెళ్లే రోడ్డు ఏర్పడింది" అన్నాడు శంకర్రావు.

"వినాయకుడిగారి రిపోర్టులకైనా పై ఆఫీసర్లు చర్య తీసుకోవాలి గదా?" అంది మళ్ళీ.

# గానుగ చెట్టు

కె. శివారెడ్డి

గానుగ చెట్టు
శీత కాలంలో మహాగాలి
వినబడుతుంటోంది వచ్చినా—మెల్లగా

ఆకా పండి
ఇకా లేచి
ఎండ నవ్వు నవ్వేని వ్యక్తని చిగుళ్ళతో
పొట్టపడ్డ ఆకు బుగ్గల్లో

సూర్యుణ్ణి
కాస్త కాస్త తినేస్తూ
ప్రాణవాయువుని లోకంమీద గుమ్మరిస్తూ
తనతో తను పంట పండుతుంటోంది

దుఃఖమూ లేదు
దరిద్రమూ లేదు
దోపిడీ లేదు

శ్రమకు తగ్గ ప్రతిఫలం పూస్తూ
చెట్టంత ప్రాణం గానుగ చెట్టు ★




- వేదకుమార్

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

"వినాయకుడు పెద్దమనిషి. అలాంటి కోపం వచ్చి పుల్లయ్యగారు ఓట్లుగాని వాళ్ళ పాట్లు గాళ్ళు. ఈ విత్తం గ్రహించిన ఆఫీసరు అయ్యప్ప గారింటు ఇన్స్పెక్షన్ అంటూ తీసుకుని వెళ్ళాడు.

రాళ్ళకు కాళ్ళు వచ్చింది నిజమే. మీరు మీ కాళ్ళతో నడిచి మల్లయ్యగారి ప్రభుత్వం సరిగా రోడ్లు వేయలేదని, అది సరిగా వేయించే పూచీ మీదని చాటి చెప్పుకుంటే ఓట్లు మీవే అని బోధించి, పైగా విలక్షణ పండుకోగాను కొంత సొమ్ము ముట్ట చెప్తామని వినాయకునికి హితోపదేశం చేశారు.

వినాయకుడు ఓట్లు, విలక్షణ పండు అనే మాటలు వినగానే పరవశించిపోయి ఆఫీసరు వ్రాసిన రిపోర్టులో తానూ సంతకం చేసి వెళ్ళిపోయాడు.

పుల్లయ్యగారి మారుమూల గ్రామంలోనే ఉండి పోయింది" అంటూ ముగించాడు శంకర్రాజు.

"అయితే ఇందులో ఇంతకీ ప్రజ్ఞావంతులు . . ."

"ఆఫీసరు! ఆయన ఆజ్ఞ లేనిదే రాళ్ళకు కాళ్ళు రావు."

"అబ్బ! ఈ రోజు మీ పని ఉంటే ఎంత బాగుండేది! ఎప్పుడూ ఏదో వ్యాపకం!" అంది ఉత్సాహంతో.

"దేనికి ! !"

"ఈ మీ సమాధానం ఎంతో బాగుంది. ఆ ఆఫీసరులాంటి తెలివిగల వాళ్ళంటే ఆమె కెంతో అభిమానం."

"అంటే ఆమె ఈ అతి తెలివి మనుషు[లను] వారిస్తుందా!" అన్నాడు శంకర్రాజు.

"నా ఉద్దేశ్యం అది కాదు. అంత తెలివి, చాకచక్యం ఉండటం మనిషి భవిష్యత్తుకి మంచిది గాదా? అంతే నా ఊహ."

"నేను వెళ్ళి వస్తాను" అంటూ లేవబోయాడు శంకర్రాజు.

"ఆగండి, కాఫీ వస్తోంది! మిమ్మల్ని బోరు కొడుతున్నాము ఈ కథలు చెప్పి. బాగాలేదా! !"

"అదేమీ లేదు" అంటూ కూర్చున్నాడు.

"రేపు మీరు రండి. వనజకు ఏ విధమైన ఎంగేజి మెంట్సు లేవు. తప్పక ఆపుచేస్తాము. మీరు చెప్ప ముందే బయటకు వెళ్ళండి."

"మీ పేరు చెప్పారు గాదు."

"మీరు అడగలేదు గదా?"

"ఇప్పుడు అడిగాను గదా! మీ పేరేమిటని?"

"పేరులో ఏముందండీ! మీ స్నేహితురాల్ని."

శంకర్రాజు ఇరకాటంలో పడ్డాడు. ఆమెను మళ్ళీ పేరు చెప్పమని అడగటమా, మానడమా అని ఆలోచించి అభిమానం అడ్డు రావడంతో "వో వెళతానండీ" అంటూ లేచాడు.

"మీ రేమి పనిమీద వచ్చారో చెప్పండి. వనజతో చెపుతాను."

"ఏమీ లేదండీ. మా అన్నగారు ఓ పనిమీద పంపారు" అన్నాడు విషయం చెప్పడానికి ఇష్టంలేక.


"వదేనండి."

"రేపు వస్తాను" అంటూ బయటకు నడిచాడు అతను.

ఆమెకూడా కుర్చీలోనుండి లేచింది నెమ్మదిగా

(సశేషం)

1 లో 6 గల ఉత్తమ లేపనం




జలుబుకి, దగ్గుకి
అనోలియమ్
కోల్డ్ రబ్
అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారీ

అనోలియమ్‌లోని ఈ 6 ఔషధ దినుసులు గాఢంగా గుణమిస్తాయి. అవి అతి చల్లగా, అయినా పటువుగా పనిచేస్తాయి— పసిబిడ్డలకుగాని, పెద్దవారికిగాని శీఘ్రంగా ఉపశమనం కలిగిస్తాయి. అనోలియమ్ కోల్డ్ రబ్‌ను కొలనుకు ముక్కుమీద, గొంతు, రొమ్ము, వీపుమీద మర్దన చెయ్యండి. బాధ తుడిచి పెట్టుకుపోతుంది.

ఇది అతి చల్లనిది అయినా అతిశక్తివంతమైనది

FDS/AM/1917TS

# పంకజాక్షి అండ్ ఫైవ్ స్టార్స్
# అతగాడు అప్పల్రాజుల కథ

*(క్రిందటి సంచిక తరువాయి)*

"[illegible] మీరు రాకపోయే [illegible] సినిమాకు [illegible] స్వాగతం [illegible]."

[illegible] గుమ్మం దగ్గరే నిలిచి [illegible].

"రండి" అందామె హాలులోకి నడుస్తూ.

[illegible] నెమ్మదిగా లోనికి నడిచి కుర్చీలో కూలబడ్డాడు అతను.

"మీరు కొద్దిగా ఆలస్యం చేశారు!" అంటూ కామెంట్ చేసిందామె.

"అవును. అనుకోకుండా జరిగిపోయింది. వెధవ ఆఫీసుపనిలో పడి ఈ విషయం మరిచిపోయాను."

"ఏమిటది?"

"ఏమీ లేదు. నా ముందు వాళ్ళు చేసుకున్న గొడవ గురించి నన్ను రిపోర్టు అడుగుతున్నారు."

"ఓ! అంతేనా! దానికేముంది? సింపుల్ డిస్పోజల్" అందామె నవ్వుతూ.

"అదెలాగ?!" అన్నాడు ఆశ్చర్యపోతూ.

"అది అంతే. ఆనాటిదే ఓ అప్పల్రాజు కథ ఉంది, చెప్పమంటారా?"

"ఆశ్చర్యం" అన్నాడు నవ్వుతూ, కథ వినాలనే కుతూహలంతో.

"కాలేజీ చదువులకూ, ఆఫీసులలో పనులకూ సంబంధం లేనిది మన సంప్రదాయం.

అప్పల్రాజు ఓ కాన్వెంట్ కాలేజీలో యువరాజులా ఇంజనీరింగ్ చదువూ, దానికితోడు అక్కడి సంస్కారమూ నరనరానా జీర్ణించుకొన్నాడు.

పరీక్షలు ముక్కు చివర బట్టీ పట్టిన పాఠాల పరిజ్ఞానంతో వ్రాసి చదువు పూర్తయిందనిపించుకొన్నాడు.

కాలేజీనుండి బయటకు రాగానే, పరీక్షా ఫలితాలు తెలియకుండానే అప్పల్రాజుకి ప్రభుత్వంవారు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగం ఇచ్చి ఓ ఊళ్ళో ఉంచారు.

అప్పల్రాజు ఆ ఊళ్ళోకి వచ్చి ఉద్యోగంలో చేరగానే ఊళ్ళో గుడిసెలూ, గుడిసెల ముందు ఉన్న మురికి గుంటలూ చూసి బాధపడ్డాడు. తన సెక్షన్ ఆఫీసు ఓ ఇంద్రభవనంలా ఉంటుందని ఊహించుకున్న అతనికి, [illegible] సిమెంటు రేకుల షెడ్డుగా కనబడటంతో కంగారుపడిపోయాడు. అందులో చిందర వందరగా పడి ఉన్న సిమెంటు బస్తాలు, ఓ మూల స్టీలు రాడ్లు, మరో పక్క దుమ్ముకొట్టుకుని ఉన్న తనకు కేటాయించిన టేబుల్, కుర్చీలను చూడగానే ఆత్మహత్య చేసుకుంటే మేలనుకొన్నాడు.

అప్పల్రాజుకి ఛార్జి ఇవ్వవలసిన సెక్షన్ ఆఫీసరు అతను రాగానే లేచి చిరునవ్వు తెచ్చుకుని ఆప్యాయంగా పలకరించాడు. ఆ ఊళ్ళో ఉన్న కంట్రాక్టర్లకు పరిచయం చేశాడు. ఓ పెద్ద పార్టీ ఏర్పాటు చేసి, ఆ రోజు అప్పల్రాజుని మత్తెక్కించే పానీయాల మధ్య ముంచేసి ఆ నిషా మదవతుల వద్ద దించుకొనేలా ఏర్పాటు చేసి, మళ్ళీ ఓ సారి కాలేజీలో రోజులు జ్ఞాపకం వచ్చేలా చేశాడు అతగాడు.

మరునాడు నిషా దిగని అప్పల్రాజుకి సుప్రభాతం చదివి, 'నేను పట్నం వెళ్ళాలి గదా—ట్రాన్సిట్ పీరియడ్ చాలదు' అన్నాడు అతగాడు.

అయ్యో, పాపం! ఎంత తొందరలో ఉన్నాడో అతగాడు అనుకొన్నాడు అప్పల్రాజు.

'మీకు ఛార్జి హేండోవరు చేయాలి గదా? ముందు వర్క్సు సైట్సు చూపిస్తాను. వస్తారా' అన్నాడు అతగాడు.

'సరే, పదండి' అంటూ లేచి కాలకృత్యాలు తీర్చుకొని, అతగాడు తెప్పించిన కాఫీ టిఫిన్లు తీసుకుని బయలుదేరాడు.

తాను కాలేజీలో చదువుకొనేటప్పుడు వెళ్ళిన సర్వే టూరులా సరదాగా ఉంటుంది కాబోలు. ఆదో కాలక్షేపం అనుకొన్నాడు అప్పల్రాజు.

'పదండి' అంటూ అతగాడు ఆ ఊరికి పది మైళ్ళ లోపులో ఉన్న అడవులలోని వర్క్సన్నీ చూపించి, అప్పల్రాజుకి అలసట వచ్చేసరికి ఓ కంట్రాక్టరుగారి స్టోరు షెడ్‌లోనికి తీసుకెళ్ళాడు. అక్కడ మళ్ళీ అతనికి ఆట్టహాసంతో ఆతిథ్యం ఇచ్చి మత్తెక్కించేశాడు. నెమ్మదిగా ఆఫీసుకి ఇద్దరూ చేరుకున్నారు.

అప్పల్రాజు అప్పటికే అతని అతిథి సత్కారాలకు దాసుడైపోయాడు.

'మీరు ఛార్జి హేండోవరు చేసుకుంటే నేను వెళతాను, బ్రదర్!' అన్నాడు అతగాడు.

ఆ ఆప్యాయతకు అప్పల్రాజు ఉక్కిరి బిక్కిరై పోయాడు.

'నా దేమీ అభ్యంతరం లేదు!' అన్నాడు అప్పల్రాజు.

'ఛార్జి లిస్టులు వ్రాశాను. చూడండి.'

'ఆ. చూసేదేముంది, బ్రదర్! సంతకం ఎక్కడ పెట్టమంటావో చెప్పు' అన్నాడు అప్పల్రాజు నవ్వుతూ.

'అదికాదు. చూసుకోవడం మంచిది! ఒరే, వెంకన్నా! సిమెంటు బస్తాలు, స్టీలు రాడ్లు లెక్క పెట్టు' అంటూ కేక వేశాడు అతగాడు.

'గురూ! వాళ్ళెందుకు మన మధ్య? నీ మీద నమ్మకం లేదా?' అంటూ అతని చేతులలోని ఛార్జి పేపర్లు లాక్కుని సంతకాలు చేసి ఓ కాపీ తాను తీసుకుని, మిగిలిన కాపీలు అతగాడికి ఇచ్చాడు అప్పల్రాజు.

'థాంక్స్!'

'ఇందులో థాంక్స్ చెప్పాలని ఏముంది, బ్రదర్! ఇది నా కర్తవ్యం!' అన్నాడు అప్పల్రాజు.

అతగాడు అప్పల్రాజు తానున్న రూములోనే ఉండేటట్లు ఏర్పాటు చేసి సాయంత్రం బస్సు ఎక్కేశాడు.

తరవాతే అసలు కథ అంతా ప్రారంభం అయింది.

అప్పల్రాజు అవసరం వచ్చి సిమెంటు కాంట్రాక్టర్లకి ఇష్యూ చేద్దామని చూశాక అతనికి అసలు తప్పేదేమిటో గుర్తుకు వచ్చింది.

ఛార్జి పేపర్లు చూసుకొని బావురుమన్నాడు.

'స్టీలుకూడా తగ్గిందేమో చూసుకొని ఎలాగో ఏడువ్' అన్నాడు ఆఫీసరు.

స్టీలు చూసుకొని తిరిగి ఏడ్చాడు.

ఆఫీసరుకి ఏం చెప్పాలో, ఏమని చెప్పాలో అర్థం కాలేదు. అతనికి అతగాడు ఇచ్చిన విందులలోని సుందర సుమ మందుల నిషాలో నలిగిపోయిన మగువల మేనులు గుర్తుకు వచ్చాయి.

కళ్ళమ్మట మళ్ళీ నీళ్ళొచ్చాయి.

లెక్క చూసుకుంటే అరు వేల రూపాయలు మిల మిల మంటూ రికవరీ పడేటట్లు కనిపించింది.

తక్షణం రెండు రోజులు సెలవు పెట్టి పట్నం బయలుదేరాడు. అంతే" అంది ఆమె.

"తెలివైన పని చేశాడు" అన్నాడు అప్పల్రాజు.

"ఓ విధంగా తెలివైన పనే మరి" అంది ఆమె.

"అవును. ఆ పాపం మరొకరి పాలబడి ఉంటుంది."

"ఆ పాపం ఎవరిదో కొన్నాళ్ళు పోయాక, కొందరు మారిపోయాక ఎవరిదో చెప్పమని ప్రభుత్వం అడిగింది!" అంటూ ప్రశ్న వేసింది ఆమె.

"వాళ్ళు మాత్రం ఏం చేస్తారు లెండి! డిపార్టుమెంటులో ఉన్నదేగా—కాలాన్ని పొడిగించడం? అదీగాక . . ."

"ఆగిపోయారేం? ? ?"

"ఏమీలేదు. నా సందేహం ఈ నాటి కా అతగాడూ, అప్పల్రాజూ, ఆ తరవాత వాడూకూడా ఆఫీసర్లై పోయి ఉంటారు— అవునా?"

"అవును!"

"ఇక వారు వ్రాసేదేమీ లేదు. ఫలానా ఫైలెన్ని కనబడటం లేదు. కాపీ పంపమనో, లేదా మీ ఛార్జి పేపర్ల కాపీలు పంపమనో వ్రాస్తూ కాలక్షేపం చేసేస్తారు. దానితో వా రున్నంత కాలం ప్రభుత్వానికి జవాబు వెళ్ళదు."

"అవునండి!" అందామె.

అతను సంభాషణ పొడిగించలేదు.

"నా దో సందేహం! మీరు అతగాడూ, అప్పల్రాజూ, ఆ తరవాత వాడూ అన్నారు. ఆ తరవాత వాడిని గురించి ఎలా ఊహించారు" అందామె సంభాషణ ప్రారంభిస్తూ.

"అదెంత సంగతి! అత్యవసర పరిస్థితుల దృష్ట్యా అప్పల్రాజుకి అపాయింటుమెంటు ఇచ్చారు. అదే ఆరోజాతో అప్పల్రాజు పట్నం వెళ్ళి మరో బంగారు పిచికకు ఉద్యోగం వేయించి, తాను అక్కడినుండి తప్పుకున్నాడు. అదీగాక అతగాడు అప్పల్రాజుకి నేర్పిన పాఠమే—అప్పల్రాజు ఆ బంగారు పిచికకు ఒప్పచెప్పి, ఆ మడుగులోనుండి తప్పుకుపోయాడు. తరవాత ఆ బంగారు పిచికకు తెలిసి



తమ్ముడైన్ని అటో దిటో మంటూ అల్లరి చేసింది. అందుచేత అది ఆఫీసర్ల నోళ్లలో నలిగి నలిగి అంతంత్తై పెద్దదయింది. పైవాళ్ళ పెరిగాయి. అప్పటికి ఆతగాడూ, అప్పలరాజూ, ఆ తరవాత వాడూ ఆఫీసర్లయి పోయారు. దానితో గొడవ చిన్నదయింది. కాని, నిప్పు ఆరిపోలేదు. చివరికి ఆ నిప్పు వాళ్ళే ఆర్పేస్తారు" అన్నాడు నెమ్మదిగా.

"అవును!" అందామె నవ్వుతూ.

"ఆఫీసుకి వెళతానండీ" అంటూ లేచాడు శంకర్రాజు.

"ఎందుకు?" అంటూ ప్రశ్నించిం దామె.

"మీరు కథ చెప్పగానే నా రిఫరెన్సుకి జవాబు దొరికింది" అన్నాడు.

"లేడికి లేచిందే పరుగన్నట్లుంది మీ వ్యవహారం" అందామె నవ్వుతూ.

"కాదండీ. అది అర్జెంటు రిఫరెన్సు!"

"అర్జెంటంటే అర్జెల్లని మీ భాషలో అర్థం కాదా!" అంది మళ్లీ నవ్వుతూ.

ఆ నవ్వుతో శంకర్రాజు పరవశించి పోయాడు. జవాబేమి చెప్పాలో అర్థం కాలేదు.

"తొందరలేదు. కూర్చోండి. వనజ వచ్చే టైము అయింది. మీరు పాపం, రోజూ వస్తున్నారు. అసలు విషయం చెప్పనేలేదు."

"ఏమీ లేదండీ!" అన్నాడు సిగ్గు పడుతూ.

"సరే, దాచుకోండి. మా వనజనే అడుగుతాను" అంది చెట్టుగా.

"అదేమీ లేదండి, మా అప్పయ్య ఆమెగార్ని ఒకసారి చూచి రమ్మన్నాడు."

"అదా కథ! చెప్పరేం? ! దానికి విషయం తెలియదులా ఉంది. రోజా ఏవేవో ఎంగేజ్‌మెంట్సు! రేపు నేను విషయం చెప్పి అపు చేస్తాము లెండి" అంది భరోసా ఇస్తూ.

"థాంక్స్!"

"మీ థాంక్స్ మాటలా ఉన్నా మనకు భలే కాలక్షేపం జరుగుతోంది."

"అవును! పత్యూథా కాలక్షేపం. మీరు కథలు చెప్తున్నారు. నేను వింటున్నాను."

ఆమె నవ్వుకుంది.

"మరిచిపోయా— మీ పేరు చెప్పారు కాదు!" అన్నాడు శంకర్రాజు.

- వేదకుమార్

"పేరులో ఏముందండీ! ఎయిత్ ఫర్లాంగు స్టోన్ లాంటి అవాంఛకను" అంది నవ్వుతూ.

శంకర్రాజు తికమక పడిపోయాడు. ఆమె చెప్పి మాటకు అర్థం తెలియలేదు. మళ్లీ అడగాలని పిచ్చి అనుకొన్నాడు.

ఆమె మళ్లీ నవ్వింది.

"మీ రేదో చెప్పారు—ఏవ రా ఎయిత్ ఫర్లాంగ్ స్టోన్? ఏ మా కథ" అన్నాడు నెమ్మదిగా.

ఆమె జవాబు చెప్పలేదు. బిగ్గరగా నవ్వింది.

అతను బిత్తరపోయాడు.

"ఆ కథ రేపు చెపుతాను లెండి! పొద్దు పోయింది. వెళతాను!" అంటూ కుర్చీలో నుండి లేచింది.

"మీ పేరు. . ." అన్నాడు మళ్లీ నవ్వుతూ.

"ఎయిత్ ఫర్లాంగ్ స్టోన్" అంది లోనికి వెళుతూ.

*   *   *

తెల్లవారింది.

ఆదివారం గదా అనుకొంటూ నెమ్మదిగా లేచి బాత్‌రూమ్ వైపు నడిచాడు.

"ఏమోయ్, రాజా! ఇదేనా రావడం?" అంది వంటింట్లోనుండి భవాని.

"అవును, వదినా!" అంటూ సమాధానం చెప్పాడు రాజా.

"ఏమోయ్, వాడు లేవలా?" అంటూ వరప్రసాదరాజు వంటింట్లోకి చొరబడ్డాడు.

"లేవడండి! పొద్దుటినుండే ఈ వెఱుగుడేమిటి? ఆదివారంకూడా అతన్ని నిద్ర పోనివ్వరా!"

"అది కాదోయ్. ఆ అమ్మాయి సంగతి. . ."

"నేను అడుగుతాను లెండి."

"ఏమని అడుగుతావు? వాలుగు రోజులయిందేమో వెళ్ళి రమ్మని చెప్పి— ఏమయిందో విషయం తెలియ లేదు."

"ఆగండి! అతను వస్తున్నాడు" అంది భవాని నెమ్మదిగా.

శంకర్రాజు ముఖం తుడుచుకుంటూ ప్రవేశించాడు.

"వదినా, కాఫీ!"

"ఒరే! నేను చెప్పిన సంగతేమి చేశావురా?" అన్నగారి ప్రశ్న.

శంకర్రాజు జవాబు చెప్పలేదు.

"అబ్బ, మీతో ఏమి వచ్చినా చిక్కే! అతన్ని కాఫీ త్రాగనిస్తారా లేదా!" అంటూ కాఫీగ్లాసు అందించింది.

వదినగారి జవాబుతో శంకర్రాజు కొంత ఊపిరి పీల్చుకొని కాఫీ తాగసాగాడు.

"నన్ను వినుక్కొంటావేమిటి? ఆ రంగారావుగారు మళ్ళీ కనబడి చెప్పారు" అన్నాడు వరప్రసాదరాజు.

"ఊఁ! వరేలెండి. ఏమోయ్! నీకు వనజ నచ్చిందా!" అంటూ శంకర్రాజు వైపు తిరిగింది.

"ఆమె కనబడలేదు!" అతని జవాబు.

భవాని, వరప్రసాదరాజు ఒకరి ముఖా లొకరు ఆశ్చర్యంగా చూసుకొన్నారు.

"రోజూ ఆమెను చూడ్డామని వనికట్టుకొని వెళుతున్నాను కాని, ఆమె దర్శనమే కరువైంది."

"అదేమిటి?" అంటూ వరప్రసాదరాజు ప్రశ్నించాడు.

"ఓ రోజు మహిళామండలికి, మర్రోజు బజారుకీ, నిన్నటిరోజున సినిమాకు వెళ్ళిందట. ఆమెగారి విజిటింగ్ అవర్సేమిటో తెలియటం లేదు."

"ఈ వేళ ఆదివారం గదా— పెందరాళే వెళితే ఇంటి దగ్గరే ఉంటుంది. వెళ్ళరా!" అంది భవాని.

"అదే అనుకొంటున్నాను."

"అనుకోవడం కాదు! బజార్లో కనబడి రంగారావు గారు నన్ను గంటసేపు ఆపు చేసి బోరు కొట్టారు. కాళ్ళు లాగుతున్నాయి గాని, ఆయన వదలలేదు. త్వరగా తెమిల్చి చెప్పి పుణ్యం కట్టుకో" అన్నాడు వరప్రసాదరాజు.

"నే నేమి చేసేది! ఆమె దర్శనం దుర్లభమై పోయింది" అంటూ నవ్వాడు శంకర్రాజు.

"ఈ వేళ మళ్ళీ వెళ్ళు! సరా?" అంటూ కాఫీగ్లాసు తీసుకొంది భవాని.

"సరే !" అంటూ హాలులోకి వచ్చాడు శంకర్రాజు.

తరవాత స్నానం ముగించుకుని, సైకిల్ బయటకు తీసి, 'ఛలో వనజ దగ్గరకు' అనుకొంటూ బయలుదేరి ఆమె ఇంటికి చేరుకున్నాడు, కథ వినాలనే కుతూహలంతో.

అనామిక అతనికి స్వాగతం పలికింది.

హాలులోకి వచ్చి సోఫాలో కూర్చున్నాడు.

ఆమె కాఫీ పట్టుకొచ్చింది.

"ఇప్పుడే తీసుకొని బయలుదేరాను" అన్నాడు మొహమాట పడిపోతూ.

"ఏమీ ఫరవాలేదు, తీసుకోండి" అంటూ కప్పు చేతి కందించింది, అతని ముఖంలోకి చూస్తూ.

ఆమె అందానికి అతను త్రుళ్ళి పడ్డాడు.

కాఫీ తీసుకొంటూంటే ఆమె వేళ్ళు అతని చేతిని తాకాయి.

అతనికి కరెంటు షాక్ కొట్టినట్లయింది.

చెయ్యి వణికింది.

కాఫీ ఒలికింది.

"కాఫీ తీసుకోవడానికి తబ్బిబ్బవుతారేమిటండీ" అంది నవ్వుతూ.

అతను తమాయించుకుని, కప్పు అందుకుని గడగడ తాగి కప్పు టీపాయ్‌మీద ఉంచాడు.

ఆమె పక్కనున్న మోడామీద కూర్చుంది.

అతనికి ఏమని సంభాషణ ప్రారంభించాలో అర్థం కాలేదు.

ఆమె అంతకంటే మాట్లాడలేదు.

"వనజ. . ." ఆ రెండు ముక్కలు మాట్లాడి మానేశాడు.

"సారీ! ఎంత సేపు ఆపు చేసినా ఆగలేదు. ఏదో మార్నింగ్ షో ఉందంటూ వెళ్ళిపోయింది."

అతని మనస్సులో ఓ పక్క నిరాశ, మరో పక్క ఆమె లేకపోయినా ఈమె ఉంది చాలు కాలక్షేపానికి అనే సంతోషం కలిగాయి.

"ఈ దినం ఆమెను ఆపుదామని ఎన్నో విధాల ప్రయత్నించాను. కాని, ఉండలేదు. 'ఈ రోజు చాలా మంచి సినిమా ఉంది, ఆ ఛాన్సు పోతే మళ్ళీ రాదు' అంది వనజ. నే నేం చేసేది!" అంది ఆమె.

"ఏం పిక్చరు?"

"హిందీ సినిమాట!" అంది మళ్ళీ నవ్వుతూ.

ఆమె నవ్వుతూంటే అలా ఎప్పుడూ చూస్తూ ఉండిపోవాలి అనిపించిం దతనికి.

ఆమె నవ్వుముఖం అతణ్ణి ఆకర్షించింది.

ఆమె అందం అతణ్ణి పరవశుణ్ణి చేస్తూంది.

అతని మనస్సులో ఆమె తిష్ఠ వేసింది.

కనబడని వనజ కంటె కనబడిన ఈమే మేలు అనుకొన్నాడు.

"మా వనజ మిమ్మల్ని చూస్తే ఈ గొడవ ఉండక పోను. రోజూ మీరు రావడం, నిరాశతో వెళ్ళిపోవడం జరుగుతోంది. వనజ కొంతమంది ఆఫీసర్ల పెళ్ళాలలా పొత్తిగా ఇంటిపట్టున ఉండదు."


అతనికి ఈ విషయమై ఏమి కామెంట్ చేయాలో అర్థం కాలేదు.

"అ! మరిచిపోయాను— మీరు ఆఫీసరే కదా! వనజ కాబోయే ఆఫీసరుగారి భార్య" అంది నవ్వుతూ.

అతనికి ఒంటిమీద జెర్రులు ప్రాకినట్లయింది. అయిష్టం ముఖంలో స్పష్టమయింది.

"ఏం, మీరు ముఖకవళికలు మార్చారు? చదువు కొన్న అమ్మాయిలు చాలా మంది కాళ్ళు కట్టేసినట్లు ఇంట్లో పడి ఉండలేరు కదా!"


"అబ్బే, ఏమీ లేదండీ! ఆమెను ఒక్కసారి చూసి వెళ్ళిపోతే నాపై మా అన్న ఉంచిన బాధ్యత తీరిపోతుంది. తరవాత పెళ్ళి విషయమా— అది నా ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది గదా?"




# కలం స్నేహితులు (Regd.)

స్త్రీ, పురుషులతో కలం స్నేహం చేయవచ్చును. ఉద్యోగ, ఆర్థిక, వివాహ, ఆరోగ్య, విద్య, వ్యాపార స్నేహ సంబంధాలు పెంపొందించుకోవచ్చును. విదేశాలలో మిత్రులను సంపాదించేందుకు, ప్రాస్పెక్టస్‌కై 20 పైసల్ల స్వంత చిరునామాగల కవరు వెంటనే పంపండి. ప్రెసిడెంటు:

ఆశాజ్యోతి కలంస్నేహితుల
కలయిక బృందం,
36-108-ఎ, పేట, కర్నూలు (A.P.)



## ఆదర్శం

లంచం అనేది ఇచ్చేవారిలో ఉందా, పుచ్చుకునే వారిలో ఉందా? లంచగొండితనం సర్వేసర్వత్ర, ఆసేతు హిమాచలం వ్యాపించి ఉన్నదని ప్రజాభిప్రాయం. ఈమధ్య ఉత్తర ప్రదేశ్‌లో కలెక్టర్ కార్యాలయానికి ఓ ముసలాయన వచ్చాడు. అర్జెంటుగా ఒక డాక్యుమెంటు కాపీ కావలసివచ్చింది. లంచం ఇస్తేగానీ పని కాదు. ఆ ముసలాయన అయిదు రూపాయలు లంచం ఇచ్చాడు. బాగా నలిగిన ఆ నోటును తీసుకోవడానికి గుమాస్తా నిరాకరించాడు. ఆ గుమాస్తా ఉద్యోగం నిలిచింది. ఆ ముసలాయన ఎవరో కాదు — ఉత్తర ప్రదేశ్ ఆర్థిక మంత్రి స్వామి ప్రసాద్‌సింగ్. ఆయన మారువేషంలో, మాములు వేషంలో రివెన్యూ ఆఫీసులకు వెళ్ళి ఇలాటి అగ్నిపరీక్షలు పెడుతుంటాడు. లంచగొండితనం, అవినీతి నిర్మూలించడం ఆయన లక్ష్యం. దేశంలో అందరు మంత్రులు ఇలాటి మంచి పనులు చేయకూడదు!

## చలి ప్రేమలు

ఆలుమగలకు కలిసి కాపురం చేయమని సలహా ఇవ్వడం అనవసరం. అందునా చలికాలంలో, చలిదేశాలలో నిప్పు వేడి తగలందే నిద్ర పట్టదు. కానీ, బ్రిటన్‌లో వంటచెరకు కరు వేర్పడింది. చలికి ఆగలేకపోతున్నారట. డాక్టర్ ఎరిక్ రిమ్మర్ ఓ ఉచిత సలహా ఇచ్చాడు. ఆలుమగలు దగ్గరైతే, చలి వారి దగ్గరకు రాదని, సంసారం మంచి శరీర వ్యాయామమని, కలిసి పడుకుంటే వేడి పుట్టి చలి పారిపోతుందని. అయితే, గర్భనిరోధ సాధనాలను దగ్గర ఉంచుకోవాలని ఆయన యువకులకు సలహా ఇచ్చాడు.

## విరుగుడు

నిజమే. పారిశ్రామిక ప్రాంతాలలో నివసించేవారికి మంచిగాలి లభించదు. ఫ్యాక్టరీలు వదిలే పొగతో కలుషితమైపోతుంది. దానివల్ల కార్మికుల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది అన్ని దేశాలలో జరుగుతున్నదే. అయితే, వైజ్ఞానికంగా పరిశ్రమలో ముందంజ వేసిన జపాన్ ఆ కాలుష్య నిర్మూలనకు ఒక పద్ధతి కనిపెట్టింది. అవసరమైన చోట్ల, అనువైన ప్రదేశాలలో ప్రాణవాయువును సరఫరా చేసే యంత్రాలు నెలకొల్పుతారట. ఆ యంత్రం నుండి వచ్చే వాయువును ఒక్క నిముషంపాటు పీల్చితే చాలు — శరీరంలో గంటల తరబడి పేరుకున్న కాలుష్యం హరించుకుపోతుంది. ఇది కార్మిక వాడలలో నివసించేవారికి మృతసంజీవిని అవుతుంది. ఆ యంత్రాలలో ఉండే ప్రాణవాయువు 99.5 శాతం స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటుంది.

## మూర్ఖం

ఆస్ట్రేలియాలో ఒక విచిత్ర సంఘటన జరిగింది. లోరా హార్ట్లీ అనే ఇల్లాలు ఆరుగురు పిల్లల తరవాత ఇక పిల్లలు అవసరం లేదని శస్త్రచికిత్స చేయించుకున్నది. అదీ భర్త అనుమతితోనే. అయినా, శస్త్రచికిత్స జరిగిన తరవాత కొన్ని రోజులు భార్యాభర్తలు కలవకూడదని డాక్టరు సలహా ఇచ్చారు. కానీ, ఆమె భర్త వినక బలవంతపెట్టగా ఆమె నిరాకరించింది. దగ్గర ఉన్న తిరుగలి రాయితో ఆమెను కొట్టి అతడు చంపివేశాడని వార్త.

## అత్తల పెత్తనం

ఎంత కాదనుకున్నా, హిందూ కుటుంబాలలో అత్తల పెత్తనం ఇంకా జోరుగానే సాగుతూంది. ఎంత చదువుకున్న కోడలైనా, అత్త మాట జవదాటదు. పల్లెప్రాంతాలలో కొడుకు, కోడలు ఎందరు పిల్లల్ని కనాలని నిర్ణయించేది ఇంటికైనా పెద్దముత్తైదువే. అందుకే కుటుంబ నియంత్రణం సరిగా అమలు జరగడం లేదు. మహిళా సంఘాలలో అత్తల్ని సభ్యులుగా చేర్చి, కుటుంబ నియంత్రణం గురించి నచ్చచెబితే,

## వింతలు విడ్డూరాలు

కోట్ల, పరిమిత కుటుంబ పథకాన్ని పాటించడానికి వారు అంగీకరించవచ్చునని డాక్టర్ డి. పి. చౌధురి ఒక పరిశీలన జరిపారు.

## చెవిటివారికి ...

చెవిటివారు ఫోన్‌లో వినగలుగుతారా? ఒకప్పుడు చెవిటివారిలో సంభాషణలు వ్రాతమూలంగా జరిగేవి. ఇప్పుడు టెలిఫోన్‌లో చెవిటివారు వినగలుగుతున్నారు. అవి మామూలు టెలిఫోన్ కాదు. టెలిఫోన్‌లో టెలిటైప్ యంత్రాన్ని అమర్చడం జరుగుతుంది. అవతలనుండి వచ్చే మాటలను టెలిటైప్ యంత్రం అతి వేగంగా టైపు చేస్తుంది. ఈ యంత్రం అమర్చడానికి అదనంగా ఒక్కొక్క ఫోనుకు 150 డాలర్లు ఖర్చు అవుతుందట.

## స్త్రీలకు మాత్రమే ...

ఢిల్లీలో ఉద్యోగాలు చేస్తున్న మహిళలు వేలు, లక్షల సంఖ్యలో ఉన్నారు. సమయానికి బస్సులు దొరక్క వేళకు ఆఫీసులకు, పెండలాడే ఇళ్ళకు వెళ్ళలేక అవస్థపడేవారు అంతకు తక్కువ కాదు. దారే పోయే కారయజమానులు కనికరించి లిఫ్టు ఇస్తే సరి. కొందరు కారులున్నా, పరాయి ఆడవారికి లిఫ్టు ఇవ్వరు. ఇచ్చినా కొందరు ఎక్కరు. అయితే, అల్లరి అమ్మాయిలు కారులలో వెళ్ళే యువకుల్ని లిఫ్టు కోరి, తరవాత వారిని అల్లరి పెట్టడం జరుగుతున్నదిట. అందువల్ల ఉద్యోగాలు చేసుకునే స్త్రీలకు, లేదా సంసార పక్షంగా ఉండే స్త్రీలకు గుర్తింపుకార్డులు మంజూరు చేస్తే, కారు గల పురుషులు స్త్రీలను అల్లరి పెట్టడం, అల్లరి అమ్మాయిలు మొహమాటానికి లిఫ్టు ఇచ్చిన పెద్దమనుషులను అల్లరి పెట్టడం ఉండదని ఢిల్లీ మహిళా సమాఖ్య ఒక నిర్ణయం చేసింది. ఈ లిఫ్టు పద్ధతి అన్ని నగరాలలోనూ ప్రవేశపెట్టవచ్చుగా.

## ఫ్లోరోసిస్

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలలో పండిన ఆహారధాన్యాలు తినేవారికి కొత్త రకం జబ్బు వస్తున్నది. నీరు ఎక్కువ నిలవ ఉన్నందున ఫ్లోరిన్, మోలిబ్డినమ్ శాతం మారుతున్నది. ఫలితంగా ఎముకలు బలహీనమవుతున్నాయి. ఇక్కడ పండిన ఆహారధాన్యాలు భుజించే వారికి మోకాళ్ళనొప్పులు వచ్చి, కొందరు నడవలేక పోతున్నారు. కొందరి కాలి ఎముకలు వంకర తిరిగి పోతున్నాయి. కొందరికి నడ్డి వంగిపోతున్నది. కొందరికి పొడవరాలు పట్టు తప్పడం, కొందరికి పళ్ళు ఊడిపోవడం జరుగుతున్నది. అంటే, కాల్షియమ్ తగ్గిపోయి ఈ అంగవైకల్యాలు ఏర్పడుతున్నాయట. ఈ వ్యాధి ముఖ్యంగా బాలలపైన, యువకులపైన ఎక్కువగా ఉన ప్రభావం చూపుతున్నది.

— శాద్వరి

---

"అవునులెండి."

"ఆ విషయం ఇంక వదిలేయండి! మీ పేరు, ఊరు చెప్పారు కాదు. మీ విషయం చెప్పండి ముందు. వనజ విషయం తరవాత ఆలోచిద్దాం!"

"నా పేరు. . ."

"ఆగిపోయారేం?" అన్నాడు ఆత్రంతో.

"నా పేరు... ఎయిత్ ఫిఫ్టీంగ్ స్మిత్." శంకర్రావుకి షాక్ కొట్టినట్లయింది.

ఆమె చిరునవ్వు నవ్వింది.

అతను తేరుకొన్నాడు.

"ఆఁ మరిచా, మీ ఆఫీసులో ఆదివారం పని చెయ్యరా?"

"నేను వెళ్ళలేదు. కాని, పని ఉంది. మరో పని తగిలింది గదా!"

"ఏమిటిది?"

"మిమ్మల్ని దర్శించుకోవడం!"

"అబద్ధం చెప్పడ మెందుకు? వనజను చూడటం కోసమని అనకూడదా!" అంది చిరునవ్వుతో.

"వనజ కోసం రాలేదు!"

"మరి!"

"మీ కోసం! మీ చిరునవ్వుల కోసం!" అందామనుకొన్నాడు. కాని, మాట్లాడలేకపోయాడు.

ఆమె మళ్ళీ ప్రశ్నించింది.

"మీ కథల కోసం!" చిన్న అబద్ధపుట్ట వేశాడు.

"అంత బాగున్నాయాండి!" అంది నవ్వుతూ.

"అవును. మీ కథలలో అవినీతి ఎంత అందంగా ఉంటుందో కనిపిస్తూంది."

"నిజం?"

"అబద్ధమేమీ కాదు. మీ అందం కూడా" అనాలనిపించింది కాని, ఆగిపోయాడు.

"మీరుకూడా మీకు తెలిసిన కథలేమైనా చెపితే బాగుంటుంది" అందామె మళ్ళీ.

"నా కేమీ కథలు రావండి!"

"చెప్పక తప్పదు!"

"ఇప్పుడు కాదు. మరొకసారి చెప్తాను. ఈ రోజు మీరే చెప్పాలి. తప్పదు. అదీగాక ఒక కథ బాకీ ఉంది గదా?"

"మీరు మరిచిపోలేదన్న మాట!"

"అవును, చెప్పండి!"

"ఏమని ప్రారంభించాలో అర్థం కావటం లేదు. అధాతో ఆఫీసర్ల గొడవే అయిపోయింది."

"ఊఁ. చెప్పండి."

(సశేషం)

(క్రిందటి సంచిక తరువాయి)

ఆఫీసునుండి బయటకు రాగానే ఏమీ తోచలేదు.

సైకిల్ తీసుకుని బయలుదేరాడు. సిమెంటు రోడ్డుమ్మట బర్రున సైకిల్ సాగిపోతూంది.

ఎండ నూడును చుర్రుమనిపిస్తూంది.

ప్రెండు కలిపిస్తే హోటల్లో దూరి కాఫీ ఇప్పించి అతని పదిలించుకొన్నాడు.

బయటకు వచ్చి పేవ్‌మెంటు మీద నిలుచున్నాడు.

ఎదురుగా 'ఏదో తెలుగు సినిమా వాల్‌పోస్టరు కళ్ళకు కొట్టవచ్చినట్లు కనబడుతూంది.

గంటా, ఎర్ర్నా రెప్పలందరు రోజుకూడా ఆ వాల్‌పోస్టరులోని రాత ప్రదర్శించిన భంగిమలు ప్రదర్శించి ఉండరు.

'డిస్కో . . డస్క్, పిక్చరులా ఉంది' అనుకొన్నాడు పేరు చూసి.

ఏమీ తోచుబాటుకాకపోతే అతనికి అటువంటి సినిమాలకు వెళ్ళడం పరిపాటి.

అయినా, సినిమాకు వెళ్ళ బుద్ధి కాలేదు.

వనజ ఇంటికి వెళ్ళడమా, మానడమా అనే సందేహం పట్టుకొంది.

ఆమె ఇంటికి వెళితే ఆవిడ దర్శనం ఉండదు సరిగదా, మరోకామె కథలచో కాలక్షేపం కావిస్తూంది.

ఏమయినా, ఆఖరిసారిగా ప్రయత్నిద్దామని వనజ ఇంటికి బయలుదేరాడు.

కారిడార్‌లోనే అతనికి అనామధేయురాలు ఆహ్వాన మందించింది.

అతను సంతోషంతో లోనికి నడిచాడు.

ఇద్దరూ కుర్చీలలో కూర్చున్నారు.

"కాఫీ— టీ. లేకపోతే కూల్‌డ్రింక్స్— లెమన్, ఆరెంజి. ఏం కావాలండీ?"

"ఇప్పుడే కాఫీ తీసుకుని వస్తున్నానండీ."

"ఎండ ఐదు గంటలు దాటినా తగ్గలేదు. కూల్‌డ్రింక్స్ తెస్తాను" అంటూ లేవబోయింది.

"వద్దు! అయితే, నేను వెళ్ళవలసి వస్తుంది" అన్నాడు నవ్వుతూ.

"సరే. మీరు వెళ్ళవద్దు. కూర్చోండి" అంటూ ఆమె కూర్చుంది.

"ఆఖరిసారిగా ఈ రోజు ప్రయత్నిద్దామని వచ్చాను. ఆమె లేనట్లుంది" అన్నాడు నవ్వుతూ.

"ఉంది. కాని, ఇప్పుడే పక్క ఇంట్లోకి పనిమీద వెళ్ళింది. త్వరలోనే వచ్చేయవచ్చు. మీ ఇద్దరి వరసా చూస్తే గోదాన భూదానాల కథలలోలా ఫలితం కనబడటం లేదు!" అంది ఆమె చిరునవ్వుతో.

"మళ్ళీ ఏదో కథ పేరు చెప్పారు. అంటే, కథ చెపుతారన్న మాట" అన్నాడు నవ్వుతూ.

"చచ్చాం! ఏదో సామెత రంటే పట్టుకొన్నారన్న మాట."

"తప్పదు! ఆమె లేదు కనక మీరు కథ చెప్పక తప్పదు."

"సరే! వినండి. కాని, నాకు వచ్చిన కథలన్నిటిలోనూ సందేహంలేనండీ. అసంపూర్తి కథలు చెప్పి మిమ్మల్ని బాధపెడుతున్నాను."

"ఫరవాలేదు. చెప్పండి."

# 5. గోదాన భూదానాల కథ

శ్రీ వరాహపురంలో కొత్తగా ఆఫీసులు తెరవగానే ప్రసాదరాజాగార్ని ఆఫీసరుగా పోస్టు చేశారు. ప్రసాదరాజాగారి గురించి చిన్నతనం నుండీ ఒక అపోహ ప్రజల్లో పాతుకొనిపోయింది.

ఆయన కడుపున పడక ముందునుండే అతని తల్లి అక్కడా అక్కడా వంటా వార్పూ చేసి కాలం గడుపుతుండేదిట. ఆవిడ భర్త కాలం చేశాక అది మరీ స్థిరమై పోయిందిట. ఈ పూట ప్రసాదం ఫలానా వారింట్లో, ఈ రోజు ప్రసాదం వారింట్లో అంటూ కాలం నెట్టుకొచ్చింది. ఆ అలవాటు కొద్దీ అతని కా పేరు పెట్టిందిట. అడ్డమైన చాకిరీ చేసి లభ్దా చదివించింది.

పేరుకు తగ్గట్టుగానే ప్రసాదరాజు ప్రసాద భక్షకుడు (ప్రసాదం = అప్యామ్యా). ఆ ప్రసాదం ఎటువంటిది అనే విచక్షణాజ్ఞానం లేకుండా భోజనం చేసేవాడు.

వరాహపురంలో మురుగుకాలవలు ఎక్కువై వరాహాలు విరవిహారం చేస్తూండటంచేత ఆ ఊరి కా పేరు అతికినట్లు సరిపోయింది. ప్రసాదరాజాగార్ని ఆ ఊళ్ళోను, చుట్టుపక్కలా ఉన్న మురుగుకాలవలను అభివృద్ధి పరిచి పుణ్యం కట్టుకోమని ప్రభుత్వం అయన్ని అక్కడకు పోస్టు చేసింది.

ప్రభుత్వం ఆయన జాయినవడంతో ముందు ఇన్వెస్టిగేషను చేయమన్నారు. దానితో ఈ సహారా ఎడారిలో ప్రసాదం కాదు గదా, తీర్థంకూడా దక్కదులా ఉంది అనుకొన్నాడు.

ఉద్యోగస్తులను మీరే నియమించుకోండి అనగానే ఆయనలో జవసత్వాలుపుంజుకొని, ప్రసాదం లభించిందని సంతోషపడ్డాడు.

అధికారుల, వినాయకుల రికమెండేషన్లనుకూడా కాదని ఉద్యోగస్తులను రిక్రూట్ చేసి ఆయన అనుకొన్న దానికి రెట్టింపు ప్రసాదం భక్షించాడు.

కొంతకాలానికి పనులు ప్రారంభం కావడంతో ఆయన జేబులు దండిగా నిండాయి. ప్రసాదరాజు అల్ప సంతోషి. అందుచేత, వంద వచ్చేచోట పాతిక, పాతిక ఇచ్చేవాళ్ళు పది చొప్పున ఇచ్చేవారు.

ప్రభుత్వం నిధులు లేవనీ, కొంత కాలం పనులు ఆపుచేయుమనీ ఉత్తర్వు ఇచ్చింది. కంట్రాక్టర్లు కనిపించడం మానేశారు. దానితో ప్రసాదరాజుగారికి మతి చెడినంత పనిఅయింది. ఏమీ తోచలేదు.

నెలల తరబడి ప్రసాదం లేక పస్తులు పడుకోవాలేమో ననిపించింది. అటువంటి తరుణంలో ఓ సెక్షన్ ఆఫీసరుగారి ట్రాన్స్‌ఫర్‌చేయుమనే అర్జీ కంట కనబడింది. 'బతికాములా, జీవుడా!' అనుకొన్నా డాయన. వెంటనే ఓ నలుగురైదుగుర్ని కలుపుతూ సెక్షన్ ఆఫీసర్లకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వేశాడు.

దానితో సప్లై ఆఫీసర్ల ( సెక్షన్ ఆఫీసర్ )లో సంక్షోభం చెలరేగింది. ఎవరు తిన్నవాళ్ళు ఒక్కొక్కళ్ళే వచ్చి ఏవేవో సాకులు చెప్పి కొంత ప్రసాదం సమర్పించుకొని, మరొక సప్లై ఆఫీసరుకి పంగనామం దిద్ది వెళ్ళిపో సాగారు.

అన్‌సీజన్‌లో ఈ బిజినెస్ చాలా బాగుంటుందని ప్రసాదరాజు గ్రహించాడు. వెంటనే సబ్-డివిజనల్ ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేయడంమొదలుపెట్టి ప్రసాదం పెద్ద మొత్తంగా తినసాగాడు.

ఇలా ఉండగా ఓ సబ్-డివిజనల్ ఆఫీసర్ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

పాపం, అయన అప్పటికే ఆఫీసరుగారి కొంప హస్తాల ఛాయల్లోనికి రెండు మార్లు వెళ్ళి తప్పించుకొని వచ్చాడు. మూడో మారు ఆఫీసరుగారు ఉత్తర్వు విసరడంతో విసుగెత్తిపోయాడు.

దానితో 'ఛలో రాజధాని' అంటూ హైకోర్టుకి పోయి రిట్ వేసి స్టే తెచ్చుకొని సింహాసనాన్ని పదిలం చేసుకొని మిగిలిన వాళ్ళకు మార్గదర్శిగా తయారయాడు.

మళ్ళీ ప్రసాదరాజుగారి గొంతులో పచ్చి వెలక్కాయ చిక్కుకొంది.

ఏం చేయాలో అర్థం కాలేదు.

ఏ విధంగానూ కడుపు నిండటం లేదు.

కాలం గడవటం లేదు.

వరాహపురంలో ఆఫీసులు తెరిచి రెండేండ్లు దాటి ముచ్చటగా మూడో ఏటలో కాలిడింది. అప్పటినుండి దానికి ఆపదలు సంభవించాయి. ఏ నెల కా నెల ఆఫీసులు ఎత్తేయమంటూ ఆర్డర్లు, మళ్ళీ పొడిగింపు ఉత్తర్వులు వస్తున్నాయి.

ఈ తరుణంలో ముప్పది మంది చిత్రరచనారచకు లకు వాళ్ళ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయించుకోవాలని కోరిక కలిగింది. రెగ్యులరైజ్ అయితే గుడ్డిలో మెల్ల అన్నట్లు ఉద్యోగానికి కొంత భరోసా ఉంటుందని ధీమా. దీనికిగాను ఓ చిత్రరచనా రచకుడు (డ్రాఫ్ట్స్‌మన్) నడుం కట్టి రంగంలోనికి దిగి ఉండ కొంత చందాలు వసూలు చేసి ఆఫీసరుగారికి కొంత ముట్టచెప్పి, మిగిలింది తాను స్వాహా చేసి మొత్తానికి ఆర్డర్లు తీసుకున్నాడు. ఉద్యోగస్తులకు కొంత ధీమా కల్పించాడు.

సొమ్ము పోతే పోయింది, ఉద్యోగం కొంత నిలుస్తుందని భావించారు—

ప్రసాదరాజగారు పుణ్యాత్ములు అంటూ ఏక కంఠంతో ఆ ముప్పది మంది ప్రస్తుతించారు.

తరవాత కొన్నాళ్ళకు ప్రసాదరాజుగారు చేసే అవక తవక పనులు చూడలేక ప్రభుత్వం విసుగెత్తి శంకరగిరి మన్యాలు ప్రాజెక్టులో ఇన్వెస్టిగేషన్ సాగించమని బదిలీ చేసింది.

ఆయన అక్కడకు వెళ్ళి ప్రసాదం లేక చిక్కి ఎడారి బతుకు బతుకుతూ మలేరియా దోమలబాధను తట్టుకోలేక కొంత కాలం అస్వస్థతకు గురిఅయి కన్ను మూశారు.

అయన కన్ను మూయగానే ఇద్దరు యమదూతలు, మరి ఇద్దరు విష్ణుదూతలు ఆ జీవుని చెరొక రెక్క పట్టుకున్నారు.

"ముందు మేము నరకానికి తీసుకుని వెళతాము" అన్నారు యమదూతలు.

"మేము ముందు స్వర్గం తీసుకుని వెళతాము" అన్నారు ఇంద్రదూతలు.

ప్రసాదరాజుగారి జీవి కీ వివాదం అర్థంగాక వాళ్ళ ముఖాలలోకి చూడసాగాడు.

"మేము తీసుకొని వెళతాము" అన్నారు యమ దూతలు మళ్ళీ.

"ముందు నరకాని కెందుకు? ఇంచుమించు శాశ్వతంగా ఈ జీవి నరకంలో ఉండేదే కదా? ముందు స్వర్గానికే తీసుకెళతాము" అన్నారు ఇంద్రదూతలు.

"మీ బాధేమిటిసి" అంటూ ప్రశ్నించాడు ప్రసాదరాజుగారి జీవుడు.



— వేదకుమార్

# ఆణిముత్యాలు

## FREE! దీర్ఘకాలం సహించే ప్రేమ ఉచితం!

ఏ పనియైనా పదిసార్లు ప్రయత్నించినా ఫలితం దక్కకపోతే నిరుత్సాహం కలిగి చెయ్యడం మానివేస్తాం. ఎంతటి త్యాగం చేసినా తక్క ప్రతిఫలం లభించకపోతే పట్టుదలగా పని చేసేవారు అరుదు. ఆ కుమారులను మంచి మార్గంలోకి నడిపించాలని ఒక తల్లి ప్రయత్నించి, ఫలితం పొందలేక విసిగి వారిని వదలి దూరంగా వెళ్ళిపోదామని తలంచి ఒక వ్యక్తితో చెప్పడం ఒక కథ ద్వారా మాట్లాడారు. రాతితో ఆ వ్యక్తి ఒక సమ్మెటతో ఒక పెద్ద బండరాయిని బద్దలు కొట్టుచున్నాడు. ఎంత కొట్టినా రాయి పగిలిపోవడం లేదు. కొట్టి కొట్టి చేతులు నొప్పెట్టుతున్నాయి. "ఇది నా చేతకాదు, ఈ పని మానేస్తాను" అని విరమించుకొని పోదామనుకుంటే ఒక గంభీర స్వరం వినిపించింది. "బండ్రాతిని ఈ పని కొన్ని వందల సార్లు నీవు చేయించడం లేదా నీకు తెలియదా?" "నాకు తెలుసు", బదులిచ్చాడు ఆ వ్యక్తి. "అయితే దీనిని విరమించుకొని వెళ్ళి పోదామని ఎందుకు ఆలోచిస్తున్నావు?" "ఎంత కొట్టినా ఫలితం రావడం లేదు. ఈ బండరాయి పగలడం లేదు" అన్నాడా వ్యక్తి నిరాశతో. "పని చేయుటం నీ కర్తవ్యం. ఫలితం దైవచిత్తం" "Only the work is in your hands but not the result" నిరాశతో ఆగిన ఆ బండరాయిని సుత్తితో కొట్టడం ఆరంభించాడు. ఉత్సాహంతో ఆ బండరాయి వెయ్యి ముక్కలయింది. దుష్టులైన కుమారులను విడిచి పారిపోవడం వల్ల తల్లులు పిల్లలకు సేవ చేసి వారిని మంచి మార్గంలోకి తిప్పుటకు పట్టుదలతో ప్రయత్నించాలి. ఆ దుష్టులైన కుమారులు తల్లిదండ్రుల త్యాగాన్ని, ప్రార్థనలు, సహాయాన్ని గుర్తించి మార్పు చెంది మంచి మార్గంలో నడిచి కీర్తిప్రతిష్ఠలు సంపాదించడానికి అవకాశం ఉంది. Responsibility is in our hands Its results are in God's hands. మేలు చేయుటయందు విసుగక పట్టుదలతో ఉన్నయెడల తగిన కాలమందు పంటను సమకూర్చుకొందుము. "ప్రేమ దీర్ఘకాలము సహించును. దయ చూపించును. అసూయపడదు. డంబముగా ప్రవర్తించదు. అది ఉప్పొంగదు. అమర్యాదగా నడువదు. స్వప్రయోజనమును విచారించుకొనదు. దుర్నీతి విషయమై సంతోషింపక సత్యమందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును, అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును." అని పరిశుద్ధ పౌలు సెలవిచ్చాడు.

నిజంగా ఈ ప్రేమ మనలో ఉంటే ఎంత బాగుండు కదా! ఇది క్రీస్తు ప్రేమ. ఆ క్రీస్తును గూర్చి తెలుసుకొన్నారా?

—చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం ఉచితం ఉచితం

మీరు మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధన మీద ఒక్కటి సర్టిఫికేట్ పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుపై మీ అడ్రసు స్పష్టంగా వ్రాసి పంపండి. పోస్టు ఖర్చులు కూడ మావే.

Hope

ఇదీ అడ్రసు:
ఎస్. జాన్ డేవిడ్
'నిరీక్షణ'
పోస్టు బాక్సు నెం. 12,
చిలకలూరిపేట.
(గుంటూరు జిల్లా)
A.M.G.

Gospel Message inserted by Mr. S. John David, 'Nireekshana', Post Box No. 12, Chilakaluripet, Guntur Dt. through M/s. Hope Advertising and Public Relations, Swamy Street, Gandhinagar, VIJAYAWADA-3.

Dec—4,Hope|A.M.G.

"మీ పాపపుణ్యాల లెక్కల ప్రకారం మీరు ముప్పయి రోజులు స్వర్గంలోనూ, మిగిలిన కాలం నరకంలోనూ గడపాలి. అందుచేత ముందు ఎక్కడికి పోవాలనుకుంటారో మీరే నిర్ణయించుకోండి" అన్నారు యమదూతలు.

"ముప్పది రోజులు లెక్కేమిటి?" అంటూ ప్రశ్నించాడు జీవుడు మళ్ళీ.

"మీరు మీ హయాములో ఎప్పుడూ పుణ్యం చేయలేదు. కానీ ముప్పది మంది జీవితాలకు శాశ్వతమైన ఉపాధి కల్పించారు. వాళ్ళు ఏకకంఠంతో మిమ్మల్ని 'పుణ్యాత్ముడు' అన్నందుకు ముప్పది రోజులు స్వర్గప్రాప్తి కలిగింది" అని వివరించారు ఇంద్రదూతలు.

"సరే, ముందు స్వర్గమే చూస్తాను, పదండి!" అన్నాడు ప్రసాదరాజుగారి జీవుడు.

యమదూతలు వెళ్ళిపోయారు.

ఇంద్రదూతలు జీవునితో విమానంలో బయలుదేరారు.

విమానంలో పోతుంటే జీవుడు క్రిందికి చూస్తూ పరిశీలించసాగాడు.

కొంత దూరం వెళ్ళాక ఓ పెద్ద నది కనిపించింది. ఆ నది ఒడ్డున ఎన్నో జీవులు కూర్చుని విచారిస్తున్నాయి.

"అదేమి నది?" అన్నాడు జీవుడు.

"అదె వైతరణీనది" అన్నాడు ఇంద్రదూత.

"చూడాలని ఉంది. విమానం దింపండి" అన్నాడు ప్రసాదరాజుగారి జీవుడు.

"ఓ అరుదు నిమిషాలలో వచ్చెయ్యాలి. ఎంతో సమయం లేదు" అంటూ విమానాన్ని క్రిందికి దింపారు ఇంద్రదూతలు.

ప్రసాదరాజుగారి జీవుడు విమానం నుండి దిగగానే ఓ సారి నది అంతా కలయజూశాడు.

ఒడ్డున కూర్చుని విచారిస్తున్న ఓ ముసలి జీవిని చూసి నిర్ఘాంతపోయాడు.

వెంటనే పరుగెత్తి ఆ జీవిని సమీపించాడు.

ఆ జీవి ప్రసాదరాజుగారి జీవిని చూడగానే బావురుమని ఏడ్చింది.

"అమ్మా!" అన్నాడు ప్రసాదరాజుగారి జీవుడు.

"నాయనా!" అంటూ ఏడ్చింది ఆ జీవి.

"ఇక్కడ ఉన్నావేమిటి?" అంటూ ప్రశ్నించాడు ప్రసాదరాజుగారి జీవుడు.

"ఎన్నాళ్ళనుండో ఈ ఒడ్డున పడి ఉన్నాను."

"అదేమిటి? నేను గోదాన భూదానాలు నీ దిన్నె రోజున చేశాను గదా? ఇంకా నీవు వైతరణి దాటలేదా!"

దానితో అవతల జీవి వలవల ఏడ్చి ఒక్కసారి చిరునవ్వు నవ్వి ఊరుకుంది.

పక్కనున్న ఇంద్రదూతలు వెంటనే చెయ్యి పట్టుకుని ప్రసాదరాజుగారి జీవుణ్ణి విమానం ఎక్కించుకుని వెళ్ళిపోయారు" అంటూ కథ ఆపుజేసింది పంకజాక్షి.

"ఆగిపోయావేం" అన్నాడు శంకర్రాజు.

"ఇంక చెప్పుకునేందు కేముంది? కథలో సందేహమే మిగిలిపోయింది."

"ఏమిటది?" అన్నాడు శంకర్రాజు ఉత్సాహంతో.

"ప్రసాదరాజు తల్లి ముందు వలవల ఏడ్చి తరవాత చిరునవ్వు నవ్వింది. దానికి కారణమేమిటో అర్థం కాలేదు. అదే చిక్కు ప్రశ్నగా మిగిలిపోయింది.

గోదాన భూదానాలు చేసినా ఆమె వైతరణి దాటనట్లుగానే అయిదు రోజులుగా ప్రకటించి మీరు వస్తున్నా

నేను ఆగమని చెపుతున్నా వనజ మిమ్మల్ని కలుసుకోలేక పోతూంది" అంటూ ఆగిందా ఆమె.

శంకర్రాజు ఆలోచనలో మునిగిపోయాడు.

ఆమె భేతాళ కథ చెప్పింది. అతను జవాబు కోసం ఆలోచిస్తున్నాడు.

ఇప్పటివరకూ ఈ పంకజాక్షి చెప్పిన నాలుగు కథలలో కల్లోలాలు సర్దగలిగాడు.

అతనిలో మౌనం చోటు చేసుకుంది.

ఆమె లోనికి వెళ్లి కాఫీ తెచ్చింది.

"కాఫీ" అంది నెమ్మదిగా.

"థాంక్స్" అంటూ అందుకున్నాడు.

"పాపం. మీ కీ కథ చెప్పి ఆలోచనలో ముంచిపెట్టున్నాను."

అతను కాఫీ తాగి ట్రేలో ఉంచుతూ తనలో తానే నవ్వుకున్నాడు.

"అంత చిక్కేమీ లేదు లెండి. వినండి" అంటూ చెప్పసాగాడు.

"ఎవ్వరైనా ఏ ఋణమైనా తీర్చుకోవచ్చు గాని, మాతృఋణం తీర్చుకోలేరు. ప్రసాదరాజు తల్లి చాలా కష్టపడి, అడ్డమైన చాకిరీ చేసి అతణ్ణి అభివృద్ధిలోనికి తీసుకుని వచ్చింది. చివరకు కొద్దిగా సుఖపడి చనిపోయింది.

ప్రసాదరాజు ఆమె చేసిన త్యాగానికి ఎంతో గొప్పగా ఆమె అంత్యక్రియలు జరిపించాడు.

పెద్దగా గోదాన భూదానాలు చేశాడు కాని, ఫలితం దక్కలేదు. కారణం చాలా పెద్దది.

ప్రసాదరాజు పెద్ద ఆఫీసరు. అతని చేతి క్రింద అయిదుగురు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, ఇరవైమంది సబ్ డివిజనల్ ఆఫీసర్లు, వంద మంది సెక్షన్ ఆఫీసర్లు పనిచేస్తున్నారు.

ఆయన ఈ శుభసందర్భంలో ఆ అయిదుగురు ఆఫీసర్లకూ మనిషి కొక ఖర్చుగా పురమాయించాడు.

అందులో ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఓ పది ఎకరాల డ్రైను పోరంబోకు భూదానానికిగాను అర్జర్లు పుట్టించి తీసుకొచ్చాడు.

మరొక ఆఫీసరు ఓ సబ్ ఆఫీసర్ని గోదానానికి గోవుని తెమ్మని రుద్దాడు.

అపరకర్మ అఖండంగా జరిగింది. భూదాన గోదానాలు పెద్ద ఎత్తున జరిగాయి.

ప్రసాదరాజుగారు భారీ ఖర్చుమనిషి అనుకొన్నారు జనం.

చివరికి గోదానగ్రహీత అది వట్టిపోయిన ఆవు అని గ్రహించాడు. భూదానగ్రహీత పొలం చూసుకుందామని వెళ్లి అది డ్రైనుపోరంబోకనీ, పిచ్చిమొక్కలుకూడా మొలవవనీ గ్రహించాడు.

ఫలితం ఇవ్వని దానాలు చేసినా, చేయకపోయినా ఒకటే!

అందుచేతనే ప్రసాదరాజుగారి జీవి అవతల నున్న తల్లిజీవిని ప్రశ్నించగానే నీవు చేసిన దానాల ఫలితం వల్లనే ఇలా జరిగింది అని వలవల ఏడ్చింది.

తరవాత అది నిన్నని ఫలితం లేదు. నీ పదవికి తగిన పని నువ్వు చేశావు అనుకుంటూ నవ్వుకుంది" అంటూ ముగించాడు శంకర్రాజు.

"అబ్బ! ఎంత బాగా విప్పి చెప్పారండీ!" అంది నవ్వుతూ ఆమె.

ఇంతలో కారిడార్‌లో కారు ఆగిన చప్పుడయింది.

'ఎవరా?' అనుకుంటూ వీథిలోకి చూశారిద్దరూ.

కారు దిగిన రంగారావుగారు లోనికి వచ్చారు.

"నమస్కారమండీ!" అంటూ లేవబోయాడు శంకర్రాజు.

"కూర్చో! కూర్చో. ఆఁ అంతా కులాసాయేనా? మీ వదినా, అన్నయ్యా! అంతా!" అంటూ పైపు ముట్టించారు.

"ఆఁ అంతా కులాసాయేనండీ!" అంటూ సమాధానం చెప్పాడు శంకర్రాజు.

"అవును, మరిచిపోయా! మా వనజ నీకు నచ్చిందా!" అన్నాడాయన కూర్చుంటూ.

"ఆమెను చూడడానికే నేను రోజూ వస్తున్నా ఆమె ఇంట్లో ఉండటం లేదండీ. ఈ రోజుకూడా అందుకే వచ్చాను."

"అదేమిటమ్మాయ్, వనజా, రాజు ఇలా అంటున్నాడు" అంటూ ఆయన ఆ పంకజాక్షి ముఖంలోనికి చూశాడు.

శంకర్రాజు నిర్ఘాంతపోయాడు.

"అదేమిటోయ్ అలా చూస్తున్నావు!" అన్నారాయన.

"మీరు. . . మీరు" అంటూ ఆగిపోయాడు శంకర్రాజు, ఆమె ముఖంలోనికి చూస్తూ.

"క్షమించండి. నేనే వనజను!" అంది నెమ్మదిగా తల వంచుకుని.

"మా అమ్మాయి నాకు నచ్చిందండీ. మా అమ్మాయి విక్రమార్కుడి మాదిరి కథలు చెప్పి పరీక్షించుకుంది. మరి నేను నచ్చానో, లేదో మీరే తెలుసుకోవాలి" అన్నాడు రాజు.

"నాన్నా! నాకూ ఇ. . ." అంటూ సిగ్గు అడ్డు రావడంతో మాట తుంచేసింది పంకజాక్షి ఉరఫ్ వనజ.

* * *

గదిలో నిశ్శబ్దం తాండవిస్తూంది.

అగరువత్తులు సువాసనలు వెదజల్లుతున్నాయి.

మంచంమీద కూర్చున్న శంకర్రాజు మనసు సంతోషంలో పరవశించిపోతూంది.

బయట అమ్మలక్కల కలకలారావం దగ్గరయింది.

అతను సర్దుకొని కూర్చున్నాడు.

అమ్మలక్కలు గది దగ్గర అమ్మాయిని వదిలి వెళ్లిపోయారు.

ఆమె లోపల అడుగు పెట్టి గడియ వేసింది.

అతను మంచంమీద నుండి లేవలేదు.

ఆమె ఓ అడుగు ముందుకు వేసింది.

"ఆగు!" అన్నాడు శంకర్రాజు.

వనజ తల వంచుకుని నిలబడింది.

"నాకూ కొన్ని సందేహా లుండిపోయాయి. క్షి చెప్పనా?" అన్నాడు రాజు.

ఆమె బెదిరిపోయింది.

"నీవు అనేక కథలు చెప్పావు. నే నొక్క కథ చెపితే వినలేవా?" అన్నాడు.

"చెప్పండి!" అంది కొంగు వేలికి చుట్టుకుంటూ.

"సరే. ఇలా వచ్చి కూర్చో" అంటూ చోటు చూపించాడు.

ఆమె కూర్చుంది.

## శిల్పసుందరుల కథ

అదొక పల్లె. ఆ ఊరు మొత్తం కలిపితే కథా కాలానికి వంద గడప దాటి ఉండదు. ఊరూ ఓ నాడు పెద్దదే కాని, ఊళ్లోవాళ్లు వలసపోయారు. ఉన్న కొద్ది మందిలోనూ చదువుకున్నవాళ్లని వేళ్లపై లెక్క కట్టవచ్చు. అలాంటి వాళ్లలో సూరపరాజు ఒకడు. అతను బి. ఏ. పట్టం తీసుకుని, బ్రతుకులో రహస్యం తెలిసినవాడు గనుక ఉద్యోగానికి పోక ఊళ్లోనే వ్యవసాయం ప్రారంభించాడు.

ఓనాడు అతగాడు మెరక చేలో వాగుపై మట్టిదిబ్బ తీయించుతుండగా ఓ రెండు శిల్పాలు, మొండిగోడలు, శిల్పములు చెక్కిన స్తంభాలు బయట పడ్డాయి.

సూరపరాజు ఈ శిల్పసంపద చూడగానే మూర్ఛపోయాడు. కొంతసేపటికి తెప్పరిల్లి వెంటనే ఒక పెద్ద నిధి దొరికినంత సంబరపడిపోయాడు. ఇంటికి వెళ్లి అట్నుంచటే పట్నం వెళ్లి ఫొటోగ్రాఫర్ను తీసుకొచ్చి ఫొటోలు తీయించి, కొంత ఉపోద్ఘాతం వ్రాసి ఎక్స్‌ప్రెస్ డెలివరీలో రెండు మూడు దినపత్రికలకు పంపించాడు.

మూడో రోజుకు ఆ పల్లెలో అమూల్యమైన ప్రాచీన శిల్పసంపద ఉన్నదని ప్రపంచం అంతటా మారుమోగింది. మరో వారం తిరగకుండానే ఎన్నో

## చందా రేట్ల మార్పు

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక చందా రేట్లు 23-1-74 వ తేదీ గల సంచికనుంచి ఈ క్రింది విధంగా మారుతున్నవి.

| | స్థానికంగా | పోస్టుద్వారా |
|---|---|---|
| మూడు నెలలకు | 9-75 | 11-05 |
| ఆరు నెలలకు | 19-50 | 22-10 |
| సంవత్సరానికి | 39-00 | 44-20 |

విడిప్రతి వెల 0-75

—సర్క్యులేషన్ మేనేజర్

యూనివర్సిటీల నుండి ఆర్కియాలాజికల్ డిపార్టుమెంటు వాళ్ళు వచ్చి ఎన్నెన్నో ఫొటోలు తీసుకున్నారు. వాటిపై పరిశోధనలు సాగించటానికి కొందరు పూను కున్నారు. మరికొంతమంది మట్టిని తవ్వి బయట పోశారు. ఓసారి నూరసరాజు చేసిందా తిరగవేశారు. పక్కనే ఉన్న పెద్ద వాగు గట్టు పెళ్లగించారు. వాగులో మట్టి తవ్వారు. చుట్టుపక్కల ఎక్కడా వాళ్ళకు మరెవిధమైన ప్రాచీన శిల్పాలూ కానరాలేదు.

చరిత్రకారులలో ఇద్దరు ముగ్గురు ఆ శిల్పాలు అశోకుని కాలం నాటివనీ, అక్కడో బుద్ధ మందిరం ఉండి తీరాలనీ థీసిస్ వ్రాశారు.

మరికొందరు కృష్ణదేవరాయల కాలం నాటివనీ, కృష్ణదేవరాయలు ఈ చుట్టుపక్కల నదుల మీదుగా పడవ యాత్రలు చేసుకుంటూ వెళ్ళాడనీ, దిగ్విజయయాత్ర తిరిగి వస్తూ ఆ యాత్రకు విజయ చిహ్నంగా ఉండాలని అక్కడ మందిరం నిర్మించి ఉండాలని, ఆ శిల్పసుందరులు రాయల రాణుల సంఖ్యను చాటి చెప్తున్నాయనీ వ్రాసుకొన్నారు.

దానితో రెండు పార్టీలు తయారయి పత్రికలలో వాదోపవాదాలు పెరిగాయి.

ఇది ఇలా జరుగుతుండగా ఆ పల్లెటూళ్లో ప్రభుత్వం తరఫున శిల్పాల భద్రత కోసం ఓ ఆఫీసు పెట్టారు.

ఊళ్ళోకి అనేక రకాలైన కొత్త మనుషులు రావడం, శిల్పాలను సందర్శించడం జరుగుతూంది.

ఉన్నట్టుండి ఓ నాడు ఆ శిల్పాల్లో ఓ సుందరి మాయమయింది. ప్రభుత్వాన్ని అన్ని పత్రికలూ విమర్శించసాగాయి. దేశం నుండి విదేశాలకు పోయే మార్గాలన్నీ కట్టుదిట్టం చేయబడ్డాయి. చివరికి ఒక పొరుగు దేశంవారు రవాణా చేస్తుండగా దాన్ని పట్టుకొని స్వస్థలానికి చేర్చారు.

ఆ శిల్పసుందరిని స్వస్థలానికి చేర్చడానికి దొంగలను పట్టుకున్న కుర్ర సి. ఐ. డి. ఆఫీసరుగారు ఆ పల్లెకు వచ్చాడు. ఆయన ఆ పల్లెలోని శిల్పాలన్నిటినీ ఓసారి తేరిపార చూచి చిరునవ్వు నవ్వుకొని వెంటనే జీపు ఎక్కి పట్నం వెళ్ళిపోయాడు.

పక్కనున్న చిన్న ఆఫీసర్లు ఆ నవ్వు ఆడిపార్టుమెంటుకొక విజయచిహ్నంగా భావించారు. ఆ ఆఫీసరుగారి నవ్వుని గూర్చి తలకొక విధంగా అనుకొన్నారు.

ఈ బొమ్మలంటే ఎందుకిలా కొట్టుకు చస్తారీ ఆర్కియాలాజికల్ డిపార్టుమెంటు వాళ్ళు అని నవ్వుకొని ఉంటాడని చిన్నబుచ్చుకొన్నారు ప్రొఫెసర్లు.

నిక్షేపంలాంటి మెరక చేను పాడయిందని నవ్వుకొన్నాడు అని అనుకొన్నాడు నూరసరాజు.

ప్రొఫెసర్ల పరిశోధన సాగుతూంది.

ఇంతకీ ఆఫీసరు ఎందుకు నవ్వాడో తెలియదు" అంటూ కథ ఆపుచేశాడు శంకర్రాజు.

వనజ సమాధానం కోసం ఎదురు చూడసాగాడు.

ఆమె ఆలోచించసాగింది.

"ఏమండీ, ఆలోచనలో పడ్డారు, అమ్మాయిగారూ?" అన్నాడు నవ్వుతూ. ఆమె ఒక్కసారి తల పైకెత్తి చిరునవ్వు నవ్వింది. అతను త్రుళ్లి పడ్డాడు.

"వినండి, అబ్బాయిగారూ! కథా కాలం నాటికి ఓ పెద్ద వాగు ఉంది గదా? కథాకాలం నాటికి రెండు దశాబ్దాల క్రితం అక్కడ ఆ వాగుపై ఆనకట్ట నిర్మాణం జరగసాగింది. ఆ రోజుల్లో అక్కడ ఉన్న ఆఫీసరుగారు కళాభిమాని.

ఆయన స్వతహాగా నటుడు. అందుచేత ఆ ప్రాజెక్టులోని ఆఫీసర్లలో కళాభిమానం రేకెత్తించాడు. కళా సేవ అంటూ కొందరితో చెప్పి, క్లబ్ కట్టిస్తామని కొందరికి చెప్పి తల కింతని వసూలు చేసి 'కళామందిర్' కట్టించడానికి పూనుకున్నాడు.

సహజ కళాభిమానిగారు శిల్పులను రప్పించి ఇద్దరు శిల్పసుందరులను మలిపించాడు.

మిగిలిన సొమ్ముతో శిల్పసుందరుల స్థాపనా, మొండి గోడలూ, స్తంభాలూ పూర్తయాయి. అప్పటికి కళాభిమానులు కొందరు ట్రాన్స్‌ఫరయి పొరుగూళ్లకు పోయారు. మిగిలిన వారు ఒళ్ళుగా జారుకున్నారు.

ప్రాజెక్టు భారీవర్షాల వల్ల సముద్రగర్భంలోనికి పోయింది. ఆఫీసర్లు ప్రాణాలతో బయట పడ్డారు. ఊళ్ళోవాళ్ళు వలస పోయారు. వాగు మేట వేసింది. ఆ శిల్పాలు భూగర్భంలో తల దాచుకొని కొన్నాళ్ళకు నూరసరాజు పుణ్యమా అని దర్శన మిచ్చాయి.

సి. ఐ. డి. ఆఫీసరు ఏ చిన్నతనంలోనో ఆ ఊళ్లో ఉండి ఉండాలి. అందుకనే ఆ శిల్పాలనూ, పరిసరాలనూ పోల్చుకొని చిరునవ్వు నవ్వాడు" అంది ఆమె.

"ఏరి అశోకుడూ, దేవరాయలూ?" అంటూ ఆగిపోయాడు రాజు.

"మన దేశంలో ఈ తరహా శిల్పసంపద చాలా చోట్ల ఉంది. అశోకుడూ లేడు, రాయలూ లేరు. ఇంతకీ నే సూహించిన జవాబు మీకు తృప్తి నిచ్చిందా?" విదురుప్రశ్న వేసిం, దామె.

"కరెక్ట్, వనజా! కరెక్ట్! నీవు నన్ను రోజూ కథల మధ్య తిప్పావు, ఎందుకు?"

"మీరు స్వతహాగా అవినీతి అంటే అసహ్యపడతారని విన్నాను. డిపార్టుమెంటులో మడి కట్టుకున్న వాళ్లే మడుగుల్లో పడుతుంటారు. ఆ సమయాలలో మీరు ప్రజ్ఞ ఎలా చూపుకుంటారో మీ కాబోయే భార్యనైన నేను తెలుసుకోవడం తప్పు లేదు గదా? అదే నా ఉద్దేశం. మరి మీ రెందుకు కథ చెప్పారు?"

"నా భార్య అయిన నీ తెలివితేటలు చాలావరకు నీ కథలలోనే తెలిసింది. కథనే చెప్పావు గాని, నీవు చిక్కు విప్పలేదు. ఆ విషయం నేను తెలుసుకుందామని కథ చెప్పాను. అన్నిటిలోనూ నీవు విజయం సాధించావు."

"చాల్లెండి" అంది సిగ్గుపడుతూ.

"నీ పేరు చెప్పమన్నాడు."

'విమల్ ఫర్లాంగ్ స్టోన్, సార్" అంది నవ్వుతూ.

"కాదు. నాకు లభించిన సజీవ శిల్పసుందరివి" అన్నాడు, ఆమె చేతులు అందుకుంటూ.

"అప్పుడు, అప్పలరాజుగారూ" అంటూ నవ్వుతూ అతన్ని వాటేసుకుంది. దీపం నవ్వింది.

(సమాప్తం)



# సపటక్ మలామ్




తామర, గజ్జి, చిడుములు, పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను పోగొట్టుటకు దివ్యమైనది.

SAPAT & CO., BOMBAY 2.

ఏజంట్లు: ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ–2.




Selling Agents: NATIONAL PRODUCTS SYNDICATE
292, T. H. ROAD, MADRAS-21